Reg. No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరి మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
సెంట్రా క్వాలిటి పజ్రములు
అన్నివూళ్లలో పరాబువ్యాపారులవద్ద దొరకును
మతి శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి
N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు

ఆంధ్రపత్రిక

316100

Founder : K. NAGESWARA ROW

VOL 31 · THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 15-8-1944 No 115

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము.
తిరుచినాపల్లి బ్రాంచి : 18, అండార్ వీధి, తెప్పకుళం.

నార్మండీలో పెద్దపెట్టున జర్మన్ సేనల తిరోగమనం

ఫలెయిసీవద్ద ఏర్పడిన చక్రబంధప్రమాదమే కారణం

"జపాన్ అంతమైతేనే గాని పసిఫిక్‌లో శాంతివుండదు"

ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ రేడియో ప్రసంగం

వాషింగ్టన్, ఆగస్టు 12: "హవాయి దీవులు, వైనాతంటి జపాన్ సేనలను తరిమివేయడానికి, ఫిలిప్పీన్స్ దీవులను పునరాక్రమించి స్వాతంత్ర్యం స్థాపించడానికి, జపాన్ నశించిన్నప్పైనే, రాజధాని టోకియోపైనే, యుద్ధం సాగించడానికి ఇక ఉపయోగ పడగలవు; ఇదివరలో న్యూగినీ, గౌడాల్ కెనాల్, మార్షల్ దీవులయుద్ధాలలో విజయ పరంపర సాధించడానికి ఉపయోగపడినవి. అందుచేత ఈ దీవులను కేవలం మన బాధ్యతకు స్థానంగా మాత్రమే పరిగణించడానికి వీల్లేదు. ఆసియా ఖండంలో భూభాగాలను ఆక్రమించుకోవాలనే ఉద్దేశం అమెరికా ఖండప్రజలకు లేదు అనేది సైబీరియా, చైనాప్రజలలో ప్రతిమ్యక్తికి తెలిసిన విషయమే," అని ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ తన పర్యటన విశేషాలనుగురించి నిన్న రేడియోలో ప్రసంగిస్తూ తెలియజేశాడు.

రూజ్వెల్టు ఇంకా ఇలాగూడా ప్రసంగించాడు:

"మా అమెరికాఖండ ప్రజలందరికీ దురాక్రమణ అంటే ఏమాత్రం గిట్టదు; దొంగచాటుగా దెబ్బలుతీయడం అన్నా మా ప్రజలకు అంతే అయిష్టం. కాసేపేమి కట్టుబట్టి కోరే పయంవాత్రం బతకవున్నప్పటికీ; ఇకమీద ఏ ఇతర జాతుల వారు మాపై దెబ్బతీయడానికి వీల్లేకుండా చేసుకోవాలన్నదే ఈవిషయం. దీనికి మేము కొంతవరకు సన్నాహపడివుండడం అవసరం. జపాన్‌మాటను నమ్మడానికి వీల్లేదు; జపాను మాటనిలకడగాని, మర్యాదగాని వున్నదేశంకాదు. జపానును

4 వ పేజీ చూడుడు

నాజీ శ్రేణుల విచ్ఛేదం

పారిపోతున్న నాజీ సేనల అగచాట్లు

లక్షమందికిపైగా జర్మనుసేన, పందలాదిగా జర్మన్ టాంకులు మిత్రసేనల చక్రబంధ ప్రమాదం నుంచి తప్పించుకోడానికి అమిత బంగారుతో ఫలెయిసీ పట్టణదిశగా చిందరవందరై తూర్పున తిరోగమిస్తున్నవని బ్రిటిషురంగం (నార్మండీ) నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ లక్షమంది జర్మన్ సైనికులకూ పలాయన మార్గం ఫలెయిసీవద్దవున్న ఇరుదారి మాత్రమే. ఆ ఒక్క దారినీ మూసివేయడానికి మిత్రసేనలు అపార జలసంపదలో ప్రయత్నిస్తున్నవి. వైర్ నదివద్ద వున్న 30 మైళ్ల రంగంలో ఫాన్‌క్లూగ్ సేనలపై మిత్రదళాలు అన్నివైపులనుంచీ కమ్ముకుపోతున్నవి. ఈ జర్మన్ సేనలు ఇంచుమించు మృత్యుకౌగిలిలో పడబోతున్నవనే చెప్పవచ్చునని ఒకవార్త. శత్రుతిరోగమనం క్రమపద్ధతిలోనే సాగిపోతున్నదని "సుప్రీమ్" కార్యాలయంనుంచి వచ్చిన మరొకప్రకటన తెలియజేస్తున్నది. ఫాన్‌క్లూగ్ సేనల తిరోగమనం శనివారం పట్టపగలు ప్రారంభమై, ఆరాత్రి అంతా, ఆదివారం మధ్యాహ్నంవరకూ సాగుతునేవున్నది, కనీ, ఆదివారాలలో మిత్రవిమానాలు నార్మండీ రంగంలో బ్రహ్మాండంగా విజృంభించినవి. మిత్రవిమాన, సైనిక, టాంకుదళాల తీవ్రవిజృంభణ ఫలితంగా తిరోగమిస్తున్న జర్మన్ సేనల ప్రతిఘటన త్వరలో అంతమయే సూచనలుకూడా కనిపిస్తున్నవని అధికారప్రకటన తెలుపుతున్నది. టెయిజ్—ఓర్నీ ప్రాంతంలో జర్మన్ ప్రతిఘటన ఎక్కువైతే, వైర్ ప్రాంతంలో చిక్కిపోయింది. మొత్తంమీద వైర్, మోర్టెయిసుల మధ్య మిత్రసేనలదే పైచెయ్యిగా వున్నది. మిత్రదళాలు కాంటీరస్తాపైగా పురోగమించి, పట్టణానికి 5000 గజాల దూరంలోకి చేరగలిగినవి.

జర్మనీకి అపజయము తప్పదు

ఒక జర్మను సేనాని అభిప్రాయము

లండన్, ఆగస్టు 14: స్టాలిను గ్రాడు ప్రాంతాన యుద్ధం సలిపిన జర్మనీ 6 వ సేన యొక్క సేనాని ఫీల్డు మార్షలు ప్రెడిలిను పాలసుగారు ప్రస్తుతం మాస్కోలో యుద్ధ ఖయిదీగ నున్నారు. వీరు మాస్కో రేడియోలో నేడు జర్మనీ ప్రజల నుద్దేశించి మాట్లాడుచు హిట్లరు ఉత్తరువుల ననుసరించి తుదివరకు 6 వ సేన స్టాలిను గ్రాడువద్ద పోరుసలిపెననియు, జర్మనీకి తగినంత రిజర్వు బలములు లేనందున ఆ పోరాట మంతయు నిష్ప్రయోజన మైనదనియు, ఈ రిజర్వుబలముల లోపమువల్లనే జర్మనీకి అపజయము తప్పదనియు చెప్పిరి.

జర్మన్ తిరోగమనం

నార్మండీ రంగంనుంచి జర్మన్ సేనల పలాయనం ప్రారంభమైంది నాజీ సేనాని ఫాన్‌క్లూగ్ తన సేనల నన్నిటినీ తూర్పుదిశకు తిరోగమింపజేస్తున్నాడు. ఇక కొన్ని గంటలలోనే సర్వతోముఖ తిరోగమనం ప్రారంభం కానున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. వైర్, మోర్టెయిన్ ముఖ్య మిత్రసేనలు ముందుకు పోతున్నవి. టించ్‌బ్రేకు మూడు మైళ్లలో మిత్రసేనలు చేరినవి. ఫలెయిసీనుంచి పాన్‌హిపు పోయే రహస్తాలకు బ్రిటిషు కెనడియన్ సేనల ప్రమాదం హెచ్చుగానే, జర్మనులు కుడిపార్శ్వంలో ప్రతిఘటనను యిస్కవ చేశారు.

లండను, ఆగస్టు 13: మోర్టెయిన్‌కు విరుద్ధమైన్లు ఉత్తరంగావున్న సోర్టివాల్ పట్టణాన్ని అమెరికను టాంకు, కాల్బలదళాలు స్వాధీనపరుచుకున్నవి.

వైర్ ప్రాంతంలో జర్మనులు తిరోగమిస్తున్నారనే సూచనలు కనిపించగానే,

4 వ పేజీ చూడుడు



క్రొత్తరకం రూ 10 నోట్లు

మదరాసు, ఆగస్టు 15: రిజర్వుబ్యాంకు వారు యిట్లు ప్రకటించు చున్నారు :—

రిజర్వుబ్యాంకు త్వరలో రూ 10 నోట్లు క్రొత్తవి ముద్రించి జారీచేయును. ఇందుకు కేంద్రప్రభుత్వం అనుమతించినది. క్రొత్తనోట్లు 8¾ అం × 5¼ అంగుళము లుండును. నోటుకి ఒకవైపున కుడివైపున రాజుగారి బొమ్మ అచ్చువేయబడి, ఎడమవైపున తెల్లనిజాగా కిటికీవలె విడిచిపెట్టబడి, అందు వాటరుమార్కు బొమ్మ రాజుగారితల ముద్రింపబడియుండును. మధ్యను పదిరూపాయలను విలువయు, రిజర్వుబ్యాంకుపేరు, గవర్నరు సంతకము ముద్రింపబడియుండును. సీరియలు నెంబరు ఆపు పచ్చగను ఇతరములన్ని వంగపువ్వురంగులోను ముద్రింపబడును.

రెండోవైపున ఒకపడవ నీటబోవుచున్నబొమ్మ ముద్రింపబడి, ఏడుభాషలలో "పదిరూపాయలు" అని ముద్రింపబడియుండును.

లండన్, ఆగస్టు 13: హాల్ మహారాదీవిపై అమెరికను విమానాలు యీదినం నాల్గవసారు జరిపిన దాడిలో 41 జపాను విమానాలు నష్టమైనవని జనరలు మాకార్థరు ప్రకటన తెలుపుచున్నది.

ఆరువారాల్లో విజృంభణ!

నాజీ సైనికులకు హిట్లర్ సందేశం

ఇటలీ, ఆగస్టు 13: జర్మను సేనలు ఆరువారాల తరువాత పెద్దపెట్టున విజృంభింపగలవని హిట్లరు తన సైనికులకు చాటినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి ఏ. కే. కురేషిగారు తెలుపుచున్నారు. జర్మనీ నియంత గావించిన యీప్రకటన ఇటలీలోని జర్మనుసేనలకు ఉత్సాహం కలిగించెనని ఒక జర్మను ఖైదీ తెలిపెనట.

ఎంపోలీలో మిత్రసేనల ప్రవేశం

లండన్, ఆగస్టు 13: అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఏ. కే. కురేషిగారి ట్లు తెలుపుచున్నారు:

"ఆర్నో నదివద్ద మిత్రసేనలు ఎక్కడా ఆగకుండా విశేష అదనపుదళాలను యుద్ధ సామగ్రులను ఆయత్తపరుచుకొని పోనదిలోయను రక్షించే గోతిక్ దుర్గశ్రేణిమీద విజృంభించుటకు సర్వసిద్ధంగా నుంటున్నవి. ఇందుకు ప్రతిబంధకంగా మిత్రసేనలు యీ నదిని దాటుటకు పలుయత్నాలు గావించినవని జర్మనులు ప్రకటించారు. కాని జనరలు అలెగ్జాండరుగారి ప్రకటన ఆ విషయమేమీ తెలుపలేదు.

ఫ్లారెన్సుకూర్పున ఆర్నోనది మలుపు నుండి జర్మనులు పూర్తిగా సెట్టబడిరి. మూడు వారాలుగా ఫలితం లేకుండా యుద్ధం సాగుచుండిన ఎంపోలీ పట్టణములో ఇపుడు మిత్రసేనలు ప్రవేశించినవి. అచ్చటి వీధులలో కొంత పోరాటం సాగుచున్నది. జర్మను సైనికులను మనవారు హతమారుస్తున్నారు.

ఆగ్నేయ భాగమున ప్రాటో మాగ్నో కొండప్రదేశమున మాంటేపియూనలే అను స్థలమున భారతీయదళము అక్రమించెను

ఫ్లారెన్సు నగరమున ఇమనేన సైనికులు యింకా ఆర్నోనది దక్షిణతీరములోనే యున్నారు కొందరు ఆఫీసర్లు మాత్రం శత్రుసైనికుల తుపాకులకు వెరవక నదినిదాటి అచ్చటిపౌరులను సహాయపడుచున్నారు.

రోములో మిత్రనాయకుల సంప్రతింపులు

లండను, ఆగస్టు 13: చర్చిలు, హర్రిమన్ లు ఇతర మిత్రమండలి సభ్యులు రోమునగరములో సమావేశమై సంప్రదింపులు జరిపిరని అజ్ఞాతవర్గం నుండి రేడియో ప్రకటన గావింపబడినది.

ప గో. కాంగ్రెసువాదుల సమావేశంపై ఆంక్ష

ఏలూరు, ఆగస్టు 14: పశ్చిమగోదావరి కాంగ్రెసువాదుల, గాంధీజీ జిన్నాకు యిచ్చిన సూచనల గూర్చి ఆలోచించుటకు గాను నిన్న సాయంకాలము సమావేశమును తేదీపాటు చేసుకొనిరి. ఆ సమావేశపు కన్వీనరైన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారిని, నిన్న పుదయం పోలీసువారు పిలిపించి, 1943, ఆగస్టు మాసములో, జిల్లా మేజిస్ట్రేటుగారిచే డిఫెన్సు రూల్సు ననుసరించి జారీచేసిన నిషేధపుటుత్తరవు క్రింద సదరు ఉద్దేశింపబడిన సమావేశము జరుపరాదని తెలియజేసిరి. సదరు ఉత్తరువు ననుసరించి సమావేశము నిలిపివేయబడెను. స్వ. వి.

విభజనకు ప్రాతికూల్యం

పంజాబ్ హిందూమహాసభ తీర్మానం

లాహోరు, ఆగస్టు 13: పంజాబు హిందూ మహాసభ నేడు నాలుగు గంటలసేపు చర్చలుచేసి, రాజాజీ ప్రణాళికను గట్టిగా నిరసిస్తూ ఒక తీర్మానం చేసింది.

రాజాజీ ప్రతిపాదనల విషయమై పంజాబు హిందువుల అభిప్రాయాలను గాంధీజీకి సముముంగా తెలుపడానికిన్ని, పంజాబు హిందువులతో సంప్రతించకుండా తనకు తానై ఏ సంగతీ నిర్ధరించవద్దని ఆయనను కోరడానికిన్ని ఇద్దరు పెద్దమనుష్యులను రేపు గాంధీజీవద్దకు రాయబారం పంపవలెనని మరియొక తీర్మానం చేయబడింది.

తీర్మానం

రాజాజీ ప్రణాళికను గురించి ఈ సభవారు చేసిన తీర్మానం ఈ క్రింది విధంగా వుంది:

'రాజాజీ ప్రణాళికలో సూచింపబడ్డ విధంగా భారతదేశాన్ని ముక్కముక్కలుగా విభజించడం విషయంపట్ల పంజాబు నందలి యావన్మంది హిందువుల ప్రాతికూల్యంగల ఈ మహాసభవారు తమ తీవ్ర అసమ్మతిని తెలుపుచున్నారు.

"కమ్యూనల్ అవార్డును అమలుపెట్టినప్పటినుంచి దేశంలోని రాజకీయ పరిస్థితి చాలా అధోగతి పట్టిందని ఈ మహాసభవారు గట్టిగా అభిప్రాయపడుచున్నారు. అదువల్ల ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను గాని, సాంఘిక ప్రతిష్టంభనను గాని పరిష్కరింపగలిగే కీలకం అంతా పాంతూలేని జిన్నాగారి కోరికలకూ, ముస్లిం లీగు వాంఛలకూ వారి యిష్టానుసారంగా తలయొగ్గడంలో లేదనీ, వీలయినన్ని రాజ్యాంగపద్ధతులతో వాటిని ధైర్యంగా, గట్టిగా ప్రతిఘటించడంలోనే ఆ కీలకమంతా ఉన్నదనీ ఈ మహాసభవారు నమ్ముచున్నారు.

"మరిన్నీ, దేశీయ భవిష్యత్రాజ్యాంగాన్ని విభజన సూత్రాలనుంచిన్ని, సాంఘిక సమస్యాసూత్రాలనుంచిన్ని తప్పించి అచ్చమయిన ప్రజాస్వామిక సూత్రాలతో నిర్మించడంలోనే భారతదేశపు రాజకీయ మోక్షము ఇమిడియున్నదనీ, మూలకంచమైన ఈ భౌగోళిక, సాంస్కృతిక చారిత్రక ఏకత్వానికే రాజాజీ ప్రణాళిక నీళ్లుతోడి సమూలంగా దాన్ని రూపుమాపడానికి కారణం కాగలదనిన్ని ఈసభవారు నమ్ముచున్నారు. మత దృష్టితో రెండు జాతులను కల్పించి జాచే జిన్నాగారి సిద్ధాంతానికి అంగీకరించేయెడల జాతీయ ఐక్యతతోను, చారిత్రిక సంప్రదాయాలతోనూ, రాజకీయ దృష్టులతోనూ సాధింపవలసిన ఏకైక భారతజాతీయతా పరిణామానికే భంగమేర్పడుతుందని ఈసభవారి అభిప్రాయము.

2 వ పేజీ చూడుడు

19 వ తేదీన గాంధి-జిన్నా సమావేశం

అత్యంత ప్రయోజనకారిగా నుండగలదని విషయజ్ఞుల అభిప్రాయం

వార్ధాగంజి, ఆగస్టు 13: గాంధిమహాత్ముడు నాహ్వానించుచు జిన్నాగారినుండి యొక తంతివార్తవచ్చుటచే, శుక్రవారము సాయంత్రము మెయిలులో మహాత్ముడు బొంబాయికి బయలుదేరి వెళ్లునని సేవాగ్రాములో నమ్మకముగా తెలియుచున్నది. ఈ నెల 19 వ తేదీ శనివారంనాడు సంభాషణలు జరుగును.

15 వ తేదీ అనంతరం ఎప్పుడైనను సరే సంభాషణలు జరుపదలచుకున్నట్లు జిన్నాగారు, గాంధిగారికి తెలియజేసిరి.

ఈ యిరువురు మహానాయకుల సమావేశము అత్యంత ప్రయోజనకారిగా నుండగలదనియు, భారతదేశ చరిత్రకు నూతన రూపొందగలదిగా నుండవచ్చునని యు విషయాభిజ్ఞులు భావించుచున్నారు.

శ్రీ రాజగోపాలాచారి కార్యక్రమమింకను సమర్పణ కాలేదు శ్రీ ఆచార్యగారు న, డా॥ సుబ్బరాయన్ గారును నేటి మధ్యాహ్నము గాంధిమహాత్ముడితో దీర్ఘకాలము సంభాషించిరి. ఈ సంభాషణలలో రాజకీయ పరిస్థితులను, సి. ఆర్ ప్రతివాదనలపై యింకరకు చేరిన విభిన్నాభిప్రాయములను ప్రాధాన్యము వహించెనని తెలియుచున్నది. రేపు మహాత్ముని దర్శనమగుటచే మామూలు మాదిరిగా సంభాషణలు జరగవు శ్రీ సుబ్బరాయన్ గారు రేపు మద్రాసుకు బయలుదేరివెళ్లనుద్దేశించుచున్నారు.

మహాదేవ్ దేశాయి సాంవత్సరిక సదర్భమున గాంధిజీ ప్రత్యేకంగా యెట్టి సందేశమును పంపుటలేదు. ప్రజలు మహాదేవ్ భాయ్ అడుగుజాడల నడవవలెననియు, నిరంతరము ఆతని సంస్మరించుచుండవలెననియు ప్రార్థనల యనంతరము జరిగిన సంభాషణలో మహాత్ముడు చెప్పెను. (ఆ. ప్రె.)

టాముసిట్టాంగ్ రహస్తాన శత్రుప్రతిఘటన

మిట్కినా భామోరోడులో ఒకగ్రామం మిత్రవశం

క్యాండి, ఆగస్టు 13: కాబాలో యనుండి చిండ్విన్ వైపు తూర్పుగా పురోగమించు చుండిన మన సేనలు ఒక వారం రోజులు శత్రు నిరోధంలో ముందుకు పోయినవి. అయితే యిపుడు అక్కడక్కడ మిగిలి యున్న శత్రు సైనిక జట్లు మిత్రసేనలతో పోరాడుటకు సిద్ధమై ప్రతిఘటిస్తున్నవి. టాయూ నుంచి సిట్టాంగ్ జిల్లా కొండ మార్గాలలో శత్రువుతో సంఘర్షణలు జరుగుచున్నవి. శత్రు నిరోధం కంటె అమిత వర్షాలు మిత్ర పురోగమనమునకు అడ్డుతగులుచున్నవి.

టిడ్డిం రహస్తాన మన పహరాదళాలు చాలా వరకు బర్మా సరిహద్దును చేరియున్నవి. సరిహద్దులో మణిపూరు ప్రాంతం వైపున హెంగ్పాం అను గ్రామంవద్ద శత్రు అధీనంలో నున్న కొన్ని గుట్టల నుండి శత్రువును తరిమివేయుటకు యత్నం జరుగుచున్నదని పత్రికాప్రకటన తెలుపుచున్నది.



అగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన

చైనాదళాలు కటక్ సైనికులు మిట్కినా భామోరోడ్డులో కాజు అను గ్రామమును పట్టుకొన్నవి. ఈ స్థలము మిట్కినాకు 20 మైళ్లు దక్షిణముననున్నది. టాంగ్ని పశ్చిమంలో గుట్టలపై మినిలియుండిన శత్రుశేషమును ప్రత్యేక మిత్రదళాలు హతమార్చెను.

మణిపూరును వదలివేసినలాగే శత్రువు ఉత్తర బర్మాలోకూడా తొందరగా వదలివేస్తున్నట్లు సూచనలు కన్పిస్తున్నాయని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఆలెన్ హంఫ్రేస్ గారు తెలుపుచున్నారు. మిట్కినానుండి భామోరోడు వెళ్లే రహస్తామీద చైనీయులు కచిన్ దళాలు రెండు రోజులలో 13 మైళ్లు ముందుకు పోగలిగారు. వర్షాలవల్ల మార్గం సరిగాలేక మిత్రసేనలు పడుచున్న కష్టాలు గమనించిచూస్తే యీ పురోగమనం కడు వేగంతో జరిగినదనియే యెంచవచ్చును. (ఆ. ప్రె)

జర్మను నావలమంపు

లండను, ఆగస్టు 13: నేటిదినం ఉదయం ఫ్రియా దీవుల ప్రాంతమున 13 జర్మను నావల మూడు పోవుచుండగా బ్రిటిషు విమానాలు ఎదిరించి బాంబులు వేసినవనియు 7 నావలు తగులబడినవనియు అధికార ప్రకటన గావింపబడినది.

రేడియో ప్రసారములు

మదరాసు, ఆగస్టు 15: రేడియో ప్రసారములు ఈ క్రింద తెలుపబడినవి.

ఆకాశవాణి: 8-30 నుండి 9-30 వరకు సంగీతము. 9-30 నుండి 10-30 వరకు సంగీతము. 10-30 నుండి 11-30 వరకు సంగీతము. 11-30 నుండి 12-30 వరకు సంగీతము. 12-30 నుండి 1-30 వరకు సంగీతము. 1-30 నుండి 2-30 వరకు సంగీతము. 2-30 నుండి 3-30 వరకు సంగీతము. 3-30 నుండి 4-30 వరకు సంగీతము. 4-30 నుండి 5-30 వరకు సంగీతము. 5-30 నుండి 6-30 వరకు సంగీతము. 6-30 నుండి 7-30 వరకు సంగీతము. 7-30 నుండి 8-30 వరకు సంగీతము.

కావలెను

మరా ఎం. ఓ. పి. మరియు హార్డ్ నుండీలకు రిజెంట్లు, కాంట్రాక్టులు కావలెను. వివరములకు:—

J. SMITH & CO.,
Barai Khali (Dacca) Bengal.

అమ్మకము

ప్రసిద్ధిచెందిన తోట (గుంటూరుకు 6 మైళ్లలో, నంబూరుస్టేషనుకు 2 మైళ్లలో, మంగళగిరిరోడ్డుప్రక్కనున్నది) 15½ యకరాలు: 1000 తాటిచెట్లు, 250 మామిడిచెట్లు, 60 పనసచెట్లు, 40 బంతిచెట్లు, 1 చెద్దమోటబావి రోసహా అమ్మబడునకు సిద్ధముగా వున్నది. టౌ॥ 9 గం॥ వరకు, మా॥ 12 నుంచి సా॥ 5 గం॥ వరకు చూచవచ్చును. వివరములకు:

శ్రీ లింగమల్లు కాశీవిశ్వనాథం,
చౌత్ర, గుంటూరు.

డా॥ అచంట లక్ష్మీపతి

[బి. ఎ., ఎం. బి. బి. ఎస్. (మద్రాస్) గారిచే] ప్రచురింపబడిన తెలుగుగ్రంథములు.

ఆయుర్వేదశిక్ష ఎనిమిది సంపుటములలో ఇప్పుడు వెలువడి సిద్ధముగా నున్నవి:—(1) వారరీయ విజ్ఞానము రు 2-8-0, (2) దర్శనములు రు 6-4-0, (3) రోగవిజ్ఞానము రు 6-4-0, (4) ఓషధ విజ్ఞానము రు 3-7-0.

ఇతరగ్రంథములు:— (1) నెల్లూరు అధ్యక్షోపన్యాసములు, (2) నంద్యాల అధ్యక్షోపన్యాసము, ఒక్కింటికి రు 0-2-, (3) ప్రాచీన భారత దేశమునందు బాలికల విద్యావిధానము, (4) క్షయ రోగ నిదానచికిత్స, (5) నూరు ఔషధయోగములు, (6) వైద్యశతక్లోకి, ఒక్కింటికి రు 0-4-0, (7) వైద్యసారము, (8) ఆంధ్ర వైద్యచింతామణి ఒక్కింటికి రు 1-0-0.

ఆయుర్వేదశిక్ష ఇంగ్లీషులోను, తెలుగులోను అచ్చగుచున్నది.

వలయువారు వ॥ శ్రీ పంచ చరణాచార్యులు:—
ఆరోగ్యమందిరము,
నర్సాపురపైదానము, గమ్మచుడేట - బెజవాడ.

"ROVER FOUNTAIN PEN FREE"

"SUN-SHINE" is an excellent wonderful tonic for health, Vigour, and Vitality. If you are weak and run down to old age at 30-40, put this great scientific invention to the test, it will make you a man of true spirit, healthy and full of driving force. You can be young by taking SUN-SHINE. Try today and enjoy the real pleasures of life. No price for youth and no youth for price. Simply to popularise in all over India we have fixed Rs. 4/- per bottle only, postage free. A "Rover Fountain Pen", England made with 14-Ct. goldnib will be given to the first few purchasers of every town. But the prize will be given to him, who will distribute our hand bills in the town according to the fixed instructions which we send with the medicine.

Note: See the remark of 'First, Purchaser" on the V. P. Parcel, so that you may be entitled to get the pen free as above. Send order to-day for medicine, SUN-SHINE, as tomorrow may be too late. Such chance comes rare in life. Write in English only, order to:- 5 (2-69)

THE EUROPEAN SCIENCE INSTITUTE,
FEROZEPUR CITY (N. INDIA).

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

వెంట్రుకలు పెరుగుటకు చేయుచున్నది. పట్టుకుంటి పెట్టిన వెంటనే పెంచును.

పాలసుగంధితైలం

[illegible] పనిచేయు. [illegible] 20 [illegible] 1-12-0 [illegible] 9

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సదనం, పెరవేలి, నెల్లూరుజిల్లా
మరిన్ని వివరాలకు:—7, సీతమ్మవీధి, వాల్టెయిర్, వెల్లిబ్ టాకీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ బ॥ ద్వాదశి 1944 సం॥ ఆగస్టు 15 మంగళవారం

ముహూ॥ ద్వా రా 10-15 ఆర్ద్రి సా 4-21 వర్జ్యం రా 4-52 మొ 6-32 కు.

బ॥ త్రయోదశి ఆగస్టు 16 బుధవారం

ముహూ॥ త్ర రా 10-41 పున సా 5-26 వర్జ్యం రా 1-51 మొ 3-33 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ బ॥ ద్వాదశి మంగళవారము

ఆంధ్రులు: రేడియో

'భారత ప్రభుత్వం వారు మూడు రేడియో యంత్రాలను వెల్పించుచున్నారు. వాటిలో నొకటి ఆంధ్రులకు యివ్వబడుతుంది' అని ప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ సభ్యులైన సర్ సుల్తాన్ అహమద్ గారు మా ప్రతినిధితో చెప్పిన మాటలను పాఠకులు గమనించి వుంటారు. రేడియో కేంద్రనిర్మాణం రమారమి ఎంత కాలంలో జరగవచ్చు అని అడిగిన ప్రశ్నకు ప్రభుత్వసభ్యులు నికరమైన జవాబు చెప్పకపోయినప్పటికీ సాధ్యమైనంత త్వరలోనే నెరవేరుతుందని సమాధానమిచ్చారు. ఎంత కాలంగానో ఆంధ్రులు ఆందోళన చేయగా చేయగా ప్రభుత్వంవారి దృష్టికైనా ఆంధ్రదేశానికి ప్రత్యేక కేంద్రం స్థాపించేందుకు ఉద్యమించడం కొంతకు కొంత సంతోషించవలసిన విషయం.

గ్రామోద్ధరణకు ముఖ్య సాధనాలలో రేడియో ఒకటి అనిన్నీ, పదిగ్రామాలకు కనీసం ఒక రేడియో సెట్టు వంతున భారతదేశంలోని మొత్తం గ్రామాలన్నింటికీ పదివేల సెట్టులను సరఫరా చేయటానికై ప్రభుత్వం వారు సంకల్పించినారనీ బ్రాడ్ కాస్టింగు సభ్యులు తమ భవిష్యత్కార్యక్రమాన్ని విశదంచేశారు. విపులమైన ఈ కార్యక్రమం యుద్ధానంతరం జరగబోయేదే గాని ఈలోపల సాధ్యపడేది కాదు. యుద్ధానంతరమైనా ఈ పదివేల రేడియో సెట్టులను లక్షలకు లక్షలు వెచ్చించి పరాయిదేశాల నుండి దిగుమతి చేయడం కంటె అవసరమైతే ఈ దేశంలో లభ్యంగానట్టి కొన్ని భాగాలనుమాత్రం దిగుమతి చేసుకొని, పౌరధరలకు గిట్టుబాటు అయ్యేట్టు మన దేశంలోనే యంత్రాలను తయారుచేసే పద్ధతిని ప్రభుత్వంవారు ప్రోత్సహించటం చాలా అవసరం. పౌరధరలకు యంత్రాలను ఈ దేశంలోనే తయారు చేయడం సాధ్యమని ఇదివరకే రుజువైంది.

భవిష్యత్కార్యక్రమం మాట అలావుంచి, యుద్ధం ముగిసే లోపల ప్రభుత్వంవారు ప్రస్తుతం చేయవలసిన పని తక్కువ లేకపోలేదు. గత సంవత్సరపు లెక్కలనుబట్టి ఆంధ్రజిల్లాలన్నిటిలోనూ పంచాయతులు కిందగానీ, పురపాలక సంఘాలు కిందగానీ మొత్తం 250 రేడియో సెట్టులు మాత్రమే పనిచేస్తున్నవి. దాదాపు 500 సెట్టులు ప్రభుత్వంవారి వద్ద అరకలుగా వున్నవట్టికీ, అనేక తావులలో బాటరీలు గాని, విద్యుచ్ఛక్తిగాని లేకపోవటం చేత ఈ సెట్టులు పనిచేయగలిగే మూలలేకుండా వున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వంవారు కనీసం బాటరీలనైనా అవసరమైన చోట్లకు సప్లయి చేయవచ్చు.

ఇక తెలుగు కార్యక్రమాలను ఎక్కువ చేసే విషయంలోగాని, తెలుగు దేశంలోవుండే సంగీతజ్ఞులకు న్యాయం కలగజేయటంలోగాని, కొత్త రేడియో స్టేషను వచ్చేవరకు చేతులు ముడుచుక్కూర్చోనక్కరలేదు. మద్రాసు కేంద్రం వుమ్మడికేంద్రం అవటం చేతనూ, తెలుగు దేశానికి ఒక కొసలో వుండిపోవటం చేతనూ, ఈ కేంద్రం ఆంధ్రులకు పనికరించడం లేదు. 1943 సంవత్సరంలో 12 మాసములూ దాదాపు జరిగిన మొత్తంగా 1598 రేడియో కచ్చేరీలకుగాను, 280½ కచేరీలు మాత్రం తెల్గువారిచేతనూ, తక్కిన 1318 ఆంధ్రేతరులచేతనూ నిర్వహించబడినవి. గంటకుమించిన కచేరీలు సంవత్సరంమీద తెలుగువారివి 13; ఆంధ్రేతరులవి 167. రెండుకోట్ల అరవైలక్షల జనాభా గలిగిన ఆంధ్రులకు ఏమాత్రం ఆదరణ జరుగుతున్నదో తెలుసుకోటానికి పైలెక్కలు చాలు. అరవలకు ప్రత్యేకంగా తిరుచినాపల్లి కేంద్రం వుంటంచేత మద్రాసు కేంద్రంలో తెలుగు కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం యివ్వవలసిందని కోరటం అహేతుకం కాదు. ఈ విషయమై మా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వ సభ్యుడు 'ఇందును గూర్చి ఆలోచన చేస్తున్నామ'న్నారు. ప్రభుత్వంవారి ఆలోచనా విధాన మెలాంటిదో చెప్పలేము. ఏదైనా, తెలుగువారిలో ఈ విషయ మెరిగిన ప్రముఖులు సలహాలను కూడ ప్రభుత్వంవారు పాటించటం అవసరం. ప్రభుత్వంవారి ఆలోచన త్వరలో తేలుతుందనీ, ప్రత్యేక కేంద్రం ఏర్పడేలోపుననే ఆంధ్రులకు జరగవలసిన న్యాయం జరుగుతుందనీ ఆశిస్తున్నాము.

వ్యవసాయ యంత్రాలు

ఢిల్లీ, ఆగస్టు 12: దేశంలో ఆహారోత్పత్తి వృద్ధిచేసేనిమిత్తమై ఏవిధమగు వ్యవసాయ యంత్రాలను యీ దేశానికి దిగుమతి చేయాలో దిగుమతిచేసిన యంత్రాలను ఏయే ప్రాంతాలకు సరఫరా చేయాలో నిర్ణయించుటకై విదేశదిగుమతి వ్యాపారస్థులున్నూ, పేర్కొనుప్రాంతాలలో వాటిని అమ్మేవ్యాపారస్థులున్నూ ఆట్టి వ్యవసాయ యంత్రాలను దేశంలో తయారుచేసే ఆసాములున్నూ కలిసి ఢిల్లీలో సమావేశమై యీనెల 14 తేదీని తత్సంబంధమైన విషయములను చర్చిస్తారు.

మహాత్మగాంధితో బెంగాల్ కాంగ్రెస్ నాయకుని చర్చ

కలకత్తా, ఆగస్టు 12: నేడు, మహాత్మ గాంధితో బెంగాల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ శరత్‌చంద్రరాయ్, మరి ఆగ్రగణ్య కాంగ్రెసువారులు సంప్రదించి, తిరిగివచ్చిరి. తమ చర్చల సారాంశమును పరిచారులకు తెలియజేసి, పెదవ రాజాజీ ప్రతిపాదనలపై మీరొక ప్రకటన గావించుదరని తెలుస్తున్నది.

రాజాజీ ప్రతిపాదనలు

కలకత్తా, ఆగస్టు 12: రాజాజీ ప్రతిపాదనలను ఖండిస్తూ, బెంగాలు కాంగ్రెసు (నవ్వంబెర్) పార్లమెంటరీ పార్టీ నేడు సమావేశమై తీర్మానించింది. భారత భవిష్యత్తుపై అతి అపాయకరమగు తీర్మానం గానున్నది.

మద్రాసుపత్రికనుంచి ధరావతు

చెన్నపురి, ఆగస్టు 14: మద్రాసునుంచి వెలువడే భారతదేశ తమిళ దినపత్రిక ప్రచురణకర్త అగు శ్రీ యస్. వి. స్వామి గారికి మా 2,000/- ప్రభుత్వంవారు ఖా. శ. వి. ప్రెస్ ఆర్డినెన్సు లో చేసిన ఆజ్ఞ ప్రకారం 10 వ తేదీలోపున మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఎదుట అప్పజెప్పాలని ఉందాలని కోరారు. జూలై 31వ తేదీ పత్రికలో ఆక్షేపణీయమైన వ్యాసాన్ని ఒకదాన్ని ప్రచురించారు.

స్వాతంత్ర్యంరాదుగాని ఐక్యం భగ్నమౌతుంది:

పాకిస్తాన్‌వల్ల ముందుతరాలకు ముప్పు: శ్రీనివాసశాస్త్రి హెచ్చరిక

చెన్నపురి, ఆగస్టు 12: "బ్రిటిషువాళ్లను వెళ్లగొట్టడంలోనే మన స్నేహం అంతం కాదు. చిరతరమైన శాంతికి కారకమై, శాశ్వత సామరస్యానికి దారిచెయ్యాలి." అని లైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు నిన్నసాయంత్రం రాజాజీ ప్రణాళికనుగూర్చి మైలాపూరు కనెడేహాలులో మాట్లాడుతూ చెప్పారు.

లైటానరబిల్ శాస్త్రిగారు పుణ్యసిద్ధాంతాలు యీవిధంగా చెప్పారు: 1940 నీస తీర్మానంలోని ప్రధానాంశాలన్నీ రాజాజీ ప్రణాళికలో పొందుపరిచారు. ఆతీర్మాన అంతర్గతం స్పష్టంగా గోచరించటంలేదు. అందులో 'స్వతంత్ర రాజ్యాలు' అనే మాటలు వాడటంవల్ల పాకిస్తాన్ ఏర్పాటు జ్యంగా వుండాలని అర్థపడేది. వాయవ్య, తూర్పుప్రాంతాలకలపటానికి దారి అవకలేదు. అవసరమైతే ఆత్మస్వాతంత్ర్యరాజ్యాలు రెండైనా మూడు నాలుగు సమకావచ్చు. ఇక "అవసరమైన ప్రాంతాలు మార్పుచేసుకోవచ్చు"అన్న దాని అర్థం సుబోధకంగా పటం లేదు అవసరార్థం పటిష్టాలలో హిందువులు అత్యధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలను పాకిస్తాన్‌లో చేర్చినా చేర్చవచ్చునని నా అభిప్రాయం. రాజాజీ ప్రణాళిక సూచనగా ఈవిషయం చెబుతోంది.

ఒకసారి విభజనసూత్రాన్ని ఆమోదించినప్పుడు యిక ముస్లింలు అత్యధిక సంఖ్యాకులుగ వున్న ప్రాంతాల్లో ప్రజానిర్ణయం తీసుకోవటమంటే యిక నిర్ణయం మాట వట్టి చెప్పవలసిందేముంది? "హిందువులు మైనారిటీ అయినందువల్ల వాళ్ళు ఓట్లన్నీ వ్యతిరేకంగా పోయినా మీకేం భయం? మొదట్లోనే మైనారిటీలు కాదన్నారన్న మాట మీ రెండవసారా లని బ జగోపాలాచారి గారంటున్నారు." "కాంగ్రెసులో మహమదులైనవారు నా పాకిస్తాన్ సిద్ధాంతాన్ని మోసిచారు ఇక దాన్ని నాయిష్టం వచ్చినప్పుడు అమలుపరచుకుంటా"నని జిన్నా అంటున్నాడు. నిజానికి జిన్నా వంటి ఆదృష్టవంతుడు రాజకీయ వేత్తల్లో పుట్టలేదు. "భావిరాజ్యాంగం మాట ఏమి వచ్చినా మిమ్మల్ని కనకోర్కెందే ఏమీ చెయ్యబో"నని విన్‌స్టన్ ప్రభువు అపూర్వంగా చెప్పినట్లు. అధికారప్రాప్తి అయిన వైస్రాయిదర్బారనంతరి ఆ హామీ, అధికారప్రాప్తియనంతరి ఈ హామీ జిన్నాగారు రెండు చేతుల్లో పెట్టుకు తూన్నాడు. కిరుమ్మిటికేమనుకు - దీనితో నీపు ముస్లిం లందరికీ ప్రాతఃస్మరణీయుడనీ, జిన్నాయే ముస్లిం లందరికీ ఏకైక నాయకుడనీ మహాత్ముడే అంగీకరించాడన్నమాట. యిక జిన్నాగారికి ఇంకేం కావాలి?

ఇకయింతేనా

కాంగ్రెసుకు మహాత్ముడూ, నీపకు జిన్నాగారూ చెప్పి ఒప్పించటంతో దేశానికి యీ వ్యవహారం పరిష్కారం అయిపోయిన నట్లే అది. న్యాయంకాదని హిందూమహాసభ తీవ్రాంధ్రోశన పాగిస్తోంది. వీరిద్దరూ ఆపని కాస్తా చేసేశాక హిందూమహాసభ, సిఖ్కులూ చెప్పిన నోరు పెట్టుకు అరిచి మాత్రం ప్రయోజనం ఏముంటుంది? పాకిస్తాన్ వచ్చేదాకా, ప్రాంతాలు నిర్ణయం జరిగేదాకా వారు పూరుకోరు. ఏదో చేసి తీరుతారు. ఈ సన్నివేశానికి బ్రిటిషు ప్రభుత్వం ఒప్పుకుంటే అనుకుందాం - అనుకోటానికేం (సవ్వు) అంకోశ చేసే వారిని అణచివెయ్యటానికి మహాత్ముడు -

జిన్నా ప్రభుత్వంతో చేసుకు కలుపుతా దన్నమాటలే! ఎంత వింత స్థితి? ఇల్లా ఒక సుతిలంవారికి కోరిందల్లా ఇవ్వటం న్యాయం కాదు.

బ్రిటిషు ప్రభుత్వం ఇది ధర్మమనీ, న్యాయమనీ, యుక్తమనీ అంగీకరించిందే అనుకుందాం. అప్పుడు ఆ యా ప్రాంతాలు నిర్ణయం, ప్రజానిర్ణయ సన్నాహాలు జరుగుతాయి అప్పుడు జిన్నాగారూ, వారి అనుచరులూ, ఇతర ముస్లింల అంటుకుపోయి "పాకిస్తాన్‌కు ఓటు" ఇవ్వండని అడుగుతారు. గాంధీజీ రాజాజీ, విభజనకు వ్యతిరేకుల మని చెప్పారు. అప్పుడు మనహిందూసోదరులకు సహాయం చెయ్యటానికి వీరిద్దరూ పోతారా? ఒకసారి ఈసిద్ధాంతాన్ని అంగీకరించినవారైనందువల్ల వీరాదికి పోనీ, పోలేరనే నా అభిప్రాయం. అప్పుడు, హిందువులు సిఖ్కులూ నిగ్రహంతో మెలగలేరు. ప్రజానిర్ణయ ప్రచారవేళా, ప్రజానిర్ణయం వేళా వీరు ఏదో చర్యకు పూనుకొని అల్లరిచేస్తారు ఇల్లాంటి పద్ధతులు రావటానికి కారణాలు కల్పించటం శోచనీయం.

(వెనకటి చూడుడు)

సంస్థానములు: భారతదేశము

బికనీరు ప్రకటనకు కాశీశ్వరరావుగారి సంతసం

బెజవాడ, ఆగస్టు 13: ఆధిక్యత భారతదేశముకంటె తాము వేరని సంస్థానాధీశ్వరులు భావించుటలేదు. ఏకమగు భారతదేశములో గౌరవప్రదమగు విధమున వ్యవహరింపవారు సిద్ధముగా నున్నారు' అని యిటీవల బికనీరు మహారాజుగారు గావించిన ప్రకటన సమయోచితమైనదనియు, శ్లాఘనీయ పూరితమైనదనియు చెప్పుచు శ్రీ అయ్యదేవర కాశీశ్వరరావుగారు ఒకప్రకటన గావించుచున్నారు. 'అన్ని సంస్థానములలోను ప్రజాప్రతినిధి ప్రభుత్వముల నేర్పరచుటయే మన ఆశయము. మారిన పరిస్థితులకనుగుణముగా తమ పరిపాలనా విధానమును మార్చుకొనవలసిన ఆవశ్యకతను సంస్థానాధీశ్వరులు బాగుగా గ్రహించియే యున్నారు' అని కాశీశ్వరరావుగారనుచున్నారు.

యుద్ధసమయమున నిజమైన జాతీయ ప్రభుత్వ మేర్పడుటకును, యుద్ధము ముగిసిన వెంటనే స్వాతంత్ర్యము పొందుటకును సర్వప్రయత్నములూ గావింపవలసినయని కాంగ్రెసును, మహమ్మదీయులను సంస్థానాధీశ్వరులు గౌరవ ప్రదముగ ఒడంబడికకుదిసిన యెడల స్వాతంత్ర్య సాధనకు అడ్డుతగులగల జేదియు నుండజాలదనియు శ్రీ కాశీశ్వరరావుగారు చెప్పుచున్నారు.

'క్విట్ ఇండియా' తీర్మానం

బర్మింగ్‌హాంసభ ఆమోదం

లండన్, ఆగస్టు 10: లండన్, విడ్నూల్, ఫుల్‌హర్‌హాంటన్, కవెంట్రీ, బర్మింగ్‌హాం నగరములయందలి కాంగ్రెస్ అభిమానులు బర్మింగ్‌హాములో జాన్ మహమ్మద్ గారి అధ్యక్షతను సభగావించి ఈ క్రింద తీర్మానము నామోదించిరి: "1942 సం॥న జూలాయిలో కాంగ్రెసువారు గావించియుండిన 'క్విట్ ఇండియా' తీర్మానమును సంపూర్ణముగా నామోదించు చున్నట్లు ఈ మహాసభవారు మరల ఉద్ఘాటించుచున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ మహాసభవారి కార్యవిధానము యెడలను కార్యక్రమము యెడలను గల భక్తి విశ్వాసములను సభవారు ఇందు మూలకముగా మరల గ్రువపరుచుచున్నారు. మరియు గాంధిమహాత్ముని కాంగ్రెసు నాయకత్వము యెడల సంపూర్ణ విశ్వాసము ప్రకటించుచున్నారు."

తూర్పు లండనులో జరిగిన భారతీయుల సభలో నానికుల ప్రతినిధులు, విద్యార్థులప్రతినిధులు, పంజాబు హిందూ పౌరకూటమి సంఘ కార్యదర్శియైన బ్రిజలాలుగారినీ సేవాగ్రామానికి మహాత్ముని వద్దకుపంపవారునిశ్చయించిరి.

ఈమహానిమము సమయంలో తమ తమ వ్యక్తిగత విశేషాలన్నిటిని మరచి, పంజాబులోని అన్ని పక్షాల హిందువులున్న సమష్టిగా కలసి దేశంలోని తదితర జాతీయవర్గాలతో బాటు రానున్న ప్రమాదాన్ని ఎదుర్కొని అరికట్టుటకు తాయశక్తులూ ఉపయోగించవలసిన కోరుచూ ఇంకొక తీర్మానం చేయబడెను.

సర్ చోటూరాం, సర్ మనోహరలాల్, సర్ తేజ్‌బహదూర్, లాలా రుచీరాం అంబర్వీ (యం. యల్. ఏ) మొదలైన పలువురు పెద్దలనుంచి వచ్చిన సందేశాలు సభలో చదువబడెను.

రెవిన్యూమంత్రి సందేశము

తన సిద్ధాంతాలకు కలతత్వ ప్రయుక్తమయిన పద్ధతులూ, సమాధానాలూ పొందుకలియ ఉంచు తానుపడు పాడుకు కాలేదందుకు ఖేదాన్ని వెల్లడిస్తూ పంజాబు రెవిన్యూమంత్రియైన చౌధురీ సర్ చోటూరాంగారు సభకు పంపిన తన సందేశాన్ని ఈ క్రింద చదివారు: "ఇటీవల రాజ్యాంగ నిర్వచనపబడిన కేంద్రాధికారాలకు గానూ, తతీయ అధికారాలన్నీ కలిగిన సంపూర్ణ స్వతంత్రపథంలోనూ కూడి, ఏకీకృతమై స్వతంత్రమైన భారతదేశంలో కష్టు సంతృప్తమైన విశ్వాస మున్నది."

సంస్థానాధీశ్వరుల ప్రకటన

కాంచనంకొరకు కన్యాహత్య

అనంతపురంలో దారుణ సంఘటన

అనంతపురం, ఆగస్టు 14: ఎనిమిదేళ్ల అమ్మాయి, పంటిలోడా సొమ్ములు, యీ పూరి పత్రం పరిసరాలలో ఆడుకుంటూ, ఆడుకుంటూ మాయమైంది. 13 తులాల బంగారం నగలు దాదాపు వెయ్యిరూపాయిల ఖరీదు చేసేది, ఆ అమ్మాయి వొంటిమీద వున్నది. పిల్లతాలూకువాళ్లు పోలీసుకు రిపోర్టుచేయగా పోలీసువారు ఆచూకీ తీసినారు. సొమ్ము ఉన్నది ఉన్నట్టుగా నొక్కివేసి, అమ్మాయి మాత్రం శవరూపంలో కన్పించింది. ఎవరో గొంతు నిరిచి, చంపి సొమ్ము తస్కరించి, శవాన్ని భూస్థాపితం చేసినారు. పోలీసువారు శవాన్ని బయటకు తీసినారు. ఈ సందర్భంలో పత్రం పరిసరాలలోవున్న చాకలి కుటుంబానికి చెందిన తల్లి కూతుళ్లను పోలీసువారు అరెస్టు చేసినారు. ఇన్‌స్పెక్టరు పి. గోపాల రెడ్డిగారునూ, సబ్ ఇన్‌స్పెక్టరు అబ్దుల్ ఖాదరుగారునూ విచారణ చేసిరి.

కర్నూలుజిల్లా ప్యాలకుర్తివుంచి పెళ్లికి ప్రయాణమై వచ్చి ఈ పూరి పత్రంలో దిగినవారికి సంబంధించినది ఈ అమ్మాయి

పాకిస్తాన్‌కు పం. హిందువులు విముఖులు

(1-వ పేజీ తరువాయి)

"ఈ దానసూచనలు చేయడానికి రాజాజీకి అసలు అధికారమేలేదు. ఈ సూచనలు బొత్తిగా అక్రమమైనవి. హిందువుల సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ జీవితాలకే చాలాఅపాయకరమైనవి. పంజాబు హిందువుల ఈ హక్కులను తమ యిష్టానుసారంగా అతిక్రమించి, వాటిని తిరగదోడడానికి ఎవ్వరికిన్నీ ఏ మాత్రపు అధికారమూలేదనీ, కాదని యెవరయినా అనుకుంటే వారు కేవలం వారి ప్రయత్నాలను రాయకప్రలాపమని ఖండించి తీరుతామనీ ఈ మహాసభవారు ఖచ్చితంగా చెప్తున్నారు."

ఈ తీర్మానాన్ని సభలో అత్యధిక సంఖ్యాకులు ఆమోదించిరి. ఏ ఇద్దరు ముగ్గురో మాత్రమే వ్యతిరేకు లుండిరి.

ఈ మహాసభ ధ్యేయం ప్రారంభ మొదలు ప్రధాన్యాన్ను బంతిగంటలన్నకు ప్రారంభమయింది. వివిధ హిందూసంస్థల ప్రతినిధులు సభలో పాల్గొనిరి. పంజాబు శాసనసభ్యులు హిందూమహాసభ ఉపాధ్యక్షులున్నూ, స్టేటులన్నిటిలో ప్రతిమాలవర్గపు వాటాలోనున్నూ అయిన శ్రీ॥ రాయిబహదూర్ బ్రిజ్ లాల్ రాయిబహదూర్ గారు సభకు అధ్యక్షులవహించిరి.

వారి జన్మభూమికి లక్ష భంగం వచ్చేటట్టున్నది కాబట్టే పంజాబు హిందువులు రాజాజీ ప్రణాళికకు తీవ్రంగా విముఖులయి యున్నారని అధ్యక్షులవారు నిష్కర్షగా చెప్పిరి:

ఇప్పటికప్పుడే పంజాబులో కలతత్వాలతో ఏర్పడ్డ ప్రభుత్వ మున్నదనీ, ఇప్పుడీ రాజాజీ ప్రణాళికను అంగీకరించడం మూలంగా ఉమ్మడి నుంచి నిష్క్రమించే పద్ధతికి పంజాబు హిందువులు సమీమరా ఒప్పుకోవడం లేదనీ రాయిబహదూర్ దుర్గాదాసుగారు (పైతీర్మానాన్ని ఉపపాదిస్తూ) ప్రసంగించిరి.

ఈ మధ్యలోనే భారతీయులనుంచి వచ్చిన పురుషోత్తమలాలు రాజపాల్ అనే ఒక ప్రతినిధులేది, ఈ తీర్మానంమీద చర్చలను గాంధీ - జిన్నా సమావేశం ముగిసేవరకూ వాయిదావేయడం మంచిదని ప్రారంభించేటప్పుడు సభలో పెద్దగొడవలు ప్రారంభమయినవి. ఎలుగుగా నాలుగు మూలలనుంచీ గొంతెత్తుతూ కేకలు పెట్టుకున్నా లక్ష్యపెట్టకుండా ఆయన తన ఉపన్యాసం తాను సాగించి, అసలు ఈ మహాసభనుకూడా వేరు మదనం బూటకమనీ ఘంటాపథంగా చెప్పివేశారు.

[illegible] కాంగ్రెస్ అధ్యక్షులైన [illegible] అధ్యక్షులు గారు లేచి తీర్మానాన్ని ప్రతిఘటించగోరేవారికి తిరిగి ఒకసారి సభలో కలవరం బయలుదేరింది.

మహాత్మునివద్దకు రాయబారం

పైన చెప్పిన రాయబారవర్గంలో అధికులైనకత హిందూమహాసభ కార్యదర్శియైన కాపైకా కేశవచంద్రగారినీ, పంజాబు హిందూ పౌరకూటమి సంఘ కార్యదర్శియైన బ్రిజలాలుగారినీ సేవాగ్రామానికి మహాత్ముని వద్దకుపంపవారునిశ్చయించిరి.

ఈమహానిమము సమయంలో తమ తమ వ్యక్తిగత విశేషాలన్నిటిని మరచి, పంజాబులోని అన్ని పక్షాల హిందువులున్న సమష్టిగా కలసి దేశంలోని తదితర జాతీయవర్గాలతో బాటు రానున్న ప్రమాదాన్ని ఎదుర్కొని అరికట్టుటకు తాయశక్తులూ ఉపయోగించవలసిన కోరుచూ ఇంకొక తీర్మానం చేయబడెను.

సర్ చోటూరాం, సర్ మనోహరలాల్, సర్ తేజ్‌బహదూర్, లాలా రుచీరాం అంబర్వీ (యం. యల్. ఏ) మొదలైన పలువురు పెద్దలనుంచి వచ్చిన సందేశాలు సభలో చదువబడెను.

రెవిన్యూమంత్రి సందేశము

తన సిద్ధాంతాలకు కలతత్వ ప్రయుక్తమయిన పద్ధతులూ, సమాధానాలూ పొందుకలియ ఉంచు తానుపడు పాడుకు కాలేదందుకు ఖేదాన్ని వెల్లడిస్తూ పంజాబు రెవిన్యూమంత్రియైన చౌధురీ సర్ చోటూరాంగారు సభకు పంపిన తన సందేశాన్ని ఈ క్రింద చదివారు: "ఇటీవల రాజ్యాంగ నిర్వచనపబడిన కేంద్రాధికారాలకు గానూ, తతీయ అధికారాలన్నీ కలిగిన సంపూర్ణ స్వతంత్రపథంలోనూ కూడి, ఏకీకృతమై స్వతంత్రమైన భారతదేశంలో కష్టు సంతృప్తమైన విశ్వాస మున్నది."

సూలు సరఫరా విధానము

మదరాసు, ఆగస్టు 13: రాష్ట్రీయ కెక్ట్రయిలు కమీషనరు యిల్లు ప్రకటించుచున్నారు:—

దక్షిణభారతదేశ మిల్లు యజమానుల సహాయంవలన ప్రతిజిల్లాలోను నిలకడగా నూలు పేరుపేరు రకాలను కోటాపద్ధతిని వ్యాపారస్థులకు నేతగాండ్రకు పంపి, దొంగవ్యాపారం అణచివేసే యేర్పాటులు పూర్తిఅయినవి.

ఏ జిల్లాకు ఏ రకపు నూలు ఇవ్వాలో నిర్ణయించబడెను. సంఘసభ్యులుగానున్న మిల్లులు ఏమిల్లు ఏ జిల్లాకు నూలు కోటాదారులకు పంపవలెనో మిల్లులసంఘం నిర్ణయించును. సభ్యులు కాని మిల్లులు ఆ జిల్లాకు పంపుచున్న కోటాలూకూడ సరిదూదీడీ నిర్ణయించును. జిల్లాలలో కోటా గలవారికే పంపుదురు. నూలు కావలసిన చోట కోటాదారునకు శాఖా కార్యాలయములేనిచో, అటి వ్యాపారస్థునకు మిల్లువలన పంపబడును. అతడు కోటా హోల్డరునకు పట్టుయిచ్చుకోవాలి, ప్రయాణపు ఖర్చులు తానే భరించాలి. కోటాదారుడు ఎక్కువమిల్లు ధరపై నూటికి 3 వా॥ అధికంగా యిచ్చుకోవలసి యుండును. మిల్లువండి సరాసరి నూలు అందుకొనువారు కోటా లేని వ్యాపారస్థులకు, మిల్లుధరపై 5½% కు మించకుండా అందజేయాలి. వారు చిల్లర వ్యాపారస్థులకు మిల్లు ధరపై 7½% కు మించకుండా అమ్మాలి. చిల్లరవ్యాపారస్థులు నూటికి 15% మించకుండా నేతగాండ్రకు అమ్మాలి. నేతగాండ్రకు చేరవిక్రయశాలనుండి అందజేసే స్కీము తయారుచేయబడుతుంది.

వెంటనే అల్లుటుతీర్చుటకు మిల్లులు 15 రోజులకు సరిపడే నూలు జిల్లాలకు పంపుచున్నవి.

అనంతపురంమునిసిపాలిటీ

మదరాసు, ఆగస్టు 14: అనంతపురం మునిసిపలు సంఘం ఆర్థికవ్యవహారాలు బాగు లేదని చాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, 1942 ప్రారంభంలో డిప్టీ ఇనస్పెక్టరు విచారణవల్ల తెలిసెను.

1942 జులయిలో హెచ్చరించి, ఆర్థిక స్థితి వృద్ధిచేసుకోకపోయిన రద్దుచేయబడునని తెలుపబడెను. అప్పటినుంచి ఏమి అభివృద్ధి అగుపడలేదు. కనుక నెలరోజులలోగా మునిసిపలు సంఘం ఒక ఏడాదివరకు ఏల రద్దుచేయరాదో తగు సంజాయిషీ తెలుపవలెనని కోరుచు ఆగస్టు 11 వ తేదీన ప్రభుత్వంవారు నోటీసుపంపిరి.

కడప హత్యకేసులో జామీను నిరాకరణ

కడపహత్యకేసులో గౌస్ మొహిద్దీన్ మరి 3 గురు హైకోర్టుకు చేసిన జామీను దరఖాస్తును న్యా॥ హాపెల్ గారు ఇటీవ విచారించి కొట్టేశారు.

పెరోల్‌పై విడుదల

మదరాసు, ఆగస్టు 13: తంజావూరు జెయిలులో డిటెన్యూలుగా వున్నకోవ్వలి గోపాలరావుగారు (మునినివాసి), తురగా పురుషోత్తంగారు 14 రోజుల పాటు పెరోల్‌పై విడుదలైనారు.

కొత్త అడ్వొకేట్లు

శ్రీ బి. రామారావు, సి. వి. లక్ష్మీనారాయణ, టి. వి. హరిరావు,

మీ గాయమును డిస్ ఫెక్టాపిల్‌తో కట్టుకట్టుము.



ఓపిల్సు అదర్శమైన పిపని వారకమందు.

చిన్న గాయములు, బొబ్బలు, గీసుకొనుట వగైరాలకును, నొప్పులు, ఉబ్బు బట్టలు మొదలైనవాటికిని తప్పక ఉపయోగించి చూడుడి.

రోషధాలు దగిలినను దొరకును.

THE BOMBAY INTERNATIONAL INDUSTRIES LIMITED.
FACTORY :- MAHIM, CITY OFFICE :- 45/47, APOLLO ST., FORT, BOMBAY.
MANAGING AGENTS :- VASANTILAL KANTILAL & CO., LIMITED.
మద్రాసు ఏజంట్లు: నిజాం కార్పొరేషన్, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మైసూరు, బెంగుళూరు: మెసర్సు మెడికల్ హాల్, అవెన్యూరోడ్, బెంగుళూరు సిటీ.

విశ్వాసము పురిగొల్పు యథార్థసంగతులు

ఇరవది మూడవ త్రైవార్షిక అంచనా నివేదికవల్ల

మరణముల అనుభవములో మంచి అభివృద్ధి

ఖర్చుల దామాయిషాలో తగ్గుదల గోచరించినవి.

కంపెనీ అప్పులను 8% కన్నా చొప్పున అంచనా సేయగా

త్రైవార్షికానికి నికరలాభాలు రూ. 1,50,88,092

అందువల్ల పాలసీదారుల రిజర్వులు రూ. 54 లక్షలకు పెరిగినవి.

డిక్లేరు చేయబడిన బోనసులు
- పూర్తి జీవిత భీమా పాలసీలకు రూ. 1000 లకు సంవత్సరానికి రూ. 12-8-0.
- ఎండోమెంటు అస్యూరెన్సు పాలసీలక్రింద రు. 1000 లకు సంవత్సరానికి రూ. 10-0-0 లు.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్డాఫీసు: బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి, జి.టి. మద్రాసు. లక్ష్మీనిలయం, మెయిన్ రోడు, విశాఖపట్టణము.



FORD

ఫోర్డు

విడిభాగాలు దొరుకుతవి

ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్సపోర్టు సంస్థలవారు ఆధారపడి తలచిన ఫోర్డు బండ్లను వాడి యూనట్సుగా కొనుక, ఫోర్డు ఒరిజినల్ విడిభాగాలు ఫుష్కలంగా స్థాపచేయబడివున్నవి.

తదితర మెషినరీలతో పాటు మీ ట్రక్కును చాల జాగ్రత్తగా వాడకలెను కొద్దిపాటి ఖర్చులు లేక మరమ్మతులు చేయించుకుంటే, పెద్ద పెద్ద మరమ్మతులకు అవసరము లుండవు. మీ ట్రక్కు దీర్ఘకాలం నూతనముగా నడిచేస్తుంది. మీ ఫోర్డు డీలరును చూడండి.

ఫోర్డు ట్రక్కులు కూడ దొరకును

అవసరమైన పెద్ద ప్రజోపయోగమునకు ఫోర్డు ట్రక్కులు నూతన కొనుడు. మీ కవసరము గలిగి ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్సపోర్టు కంట్రోలరును మన్నించి, అతడు మీ దరఖాస్తును విచారించుతాడు. మీకు దేవయినా సంబంధించి ఫోర్డు అవసరమైన కార్యకలాపము గలిగి లేదోర్డు డీలరయినా మీకు తగిన సలహాయిస్తారు మీ ఫోర్డు డీలరును యిప్పుడే చూడండి.

ఫోర్డు మోటార్ కంపెని,

ఆఫ్ ఇండియా లిమిటెడ్.

బొంబాయి — కలకత్తా — మదరాసు.

బందరులో క్రొత్త కాన్పుల ఆస్పత్రి

బందరు, ఆగస్టు 11: కృష్ణాజిల్లా రెడ్ క్రాసు సంఘమువారి బ్రాంచివారిచే, నూతనముగా బందరుపట్టణములో ప్రభుత్వపు ఆస్పత్రికి ఎదురుగా కట్టబడిన కాన్పుల ఆస్పత్రి ప్రారంభోత్సవము నిన్న సాయంకాలము జరిగెను. ఈ సభకు జిల్లా జడ్జిగారైన శ్రీ యం. రామచందర్ గారు అధ్యక్షతవహించిరి.

ప్రార్థన తర్వాత అధ్యక్షులు ఉపన్యసించుచు, బందరుపట్టణములో ఎంతకాలమునుండియో కొరతగా యున్నటువంటి కాన్పుల ఆస్పత్రి నేటికి శ్రీమతి సూర్యావతి మహాంతిగారి పట్టుదలవలన కృషిచేయబడినదనియు, ఈ ఆస్పత్రికి ప్రథమమున శంకుస్థాపన అడ్వయిజరుగా యున్న శ్రీ యస్. వి. రామమూర్తిగారు జరుపుటయు, ఆ పునాదిమీద తయారుకాబడిన ఆస్పత్రి ప్రారంభోత్సవము శ్రీ యస్. వి. రామమూర్తిగారిచే జరుపబడుటయు, ఈ నూతన ఆస్పత్రి ఆశ్చర్యము లేదనికి. ఎన్నో సంవత్సరములనుండి స్థానికముగా పేరెన్నికగన్న పత్రికాసంపాదకులను శ్రీ మట్టూరి కృష్ణారావుగారి కోర్కె నేటికి నెరవేరుటయు నడిచిరి. శ్రీ చల్లపల్లి అప్పారావుగారు కొన్ని పద్యములు చదివిన తర్వాత, రెడ్ క్రాసుసంఘ కార్యదర్శి శ్రీ ముదునూరు శేషగిరిరావుగారు తమ నివేదిక చదివిరి. ఈ ఆస్పత్రికి మిగిలిన ఖర్చులకుగాను ధూరివిరాళముల నివ్వవలని ధార్మికులను హెచ్చరించిరి. మద్రాసు గవర్నరుగారి సతీమణి ఆనరబుల్ హోప్ గారు ఆస్పత్రిని దీవించుతూ పంపినలేఖ చదువబడెను. శ్రీమతి మహాంతిగారు తనను గురించి వక్తలు నడిపినదానిలో అతిశయోక్తి లేదనియుచెప్పిరి. డబ్ల్యు. డి. వారి తరపున కృష్ణా ఈస్టరన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారైన శ్రీ యం. సత్యనారాయణమూర్తిగార్కి ఒప్పగింతచేసిరి ఈ స్థిరపు ప్రారంభోత్సవము జస్టిస్ శ్రీమతి వెంకటసుబ్బమ్మగారు శ్రీమతి సూర్యావతి మహాంతిగారి స్థానమునకు బహుమతి మొసగిరి. అధ్యక్షులు సభకుచు ఆస్పత్రికి వచ్చిన విరాళములను చెల్లించిరి కిలారు గోవిందయ్య రూ 1000/- శ్రీ కె. శ్రీనివాసరావు రూ 100/- రావు సాహెబు పాట్టిస్వామిగారు రూ 3000/- యం. నాగేశ్వరరావుగారు రూ 116/- అన్నారు అంత్య ఉపన్యాసములో ఈ శ్రీమతి మాదు ఆస్పత్రి జిల్లా డాక్టరుగారు పోషించి పెంచుదురని ఆశించిరి.

చేనేత పారిశ్రామికులు

ఒమ్రోలు, ఆగస్టు 8: కెరకపల్లి పరిసర ప్రాంతములలో సుమారు 400 చేనేత పారిశ్రామికులవర్గములు గలవు కనుక 10 మైళ్ల దూరములోవున్న పొగ్గూరు గాని భట్టిప్రోలుగాని పోయి నూలు తెచ్చుకొనినేతలు చేసుకోవలయునుగాని కెరకపల్లిలో నక్క నూలులయిన్న దీలరు లేరు కూడా లేదు యిరు గ్రామములవారికి నూలుయివ్వ నిరాకరించుచున్నారు. యిందువల్ల నేతలకు నూలు దొరకక నానా అవస్థలుపడుచు కుటుంబపోషణకు చాలా కష్టపడుచున్నారు. స్థానిక పరిశ్రమ కోసం అవసరమైన పత్తి పండించినూడా నూలు దక్కయి లేక నేతవారు పలు అవస్థలు పడుచున్నారు. ప్రభుత్వమువారు స్థానిక పరిశ్రమ పాలిటికిగాని, లేక వర్తకులయిన్న దీలరు చేర్పాటుచేసి యీ 400 వర్గములవారికి జీవకోపాధికి లోటులేకుండా యేర్పాటు చేయవలయునని చేనేత పారిశ్రామికులు కోరుచున్నారు.

అదిమలో కబ్బిక్ ప్రాజెక్యూటర్

నందిగామ, ఆగస్టు 11: నందిగామలో న్యాయవాదిగా నున్న శ్రీయుత కస్తూరి సూర్యనారాయణగారు నందిగామ అదిమలో కబ్బిక్ ప్రాజెక్యూటరుగా నియమింపబడినట్లు తెలియవచ్చినది.

కృష్ణాజిల్లాబోర్డు

సెకండరీ పాఠశాలలో సంస్కృతము నేర్పుట

బందరు, ఆగస్టు 11: కృష్ణాజిల్లా బోర్డువారి సాధారణసభా వేళను నిన్న మధ్యాహ్నము ఐదుగంటలకు బోర్డు కచ్చేరిలలో భానబహద్దూరు యం. బాపయ్యనాయుడు సారథ్యము (ప్రెసిడెంటుగారి) అధ్యక్షతను జరిగెను.

సభాప్రారంభానికు పూర్వము అధ్యక్షులు అవనిగడ్డలోని బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ మాచేటి సత్యనారాయణగారు 7 నే మరణించినందుకు, వారి మరణమువల్ల బోర్డుకును, విద్యార్థులకును ముఖ్యముగా వారి కుటుంబమువారికిని తీరని నష్టము వాటిల్లినదనియు సంతాపము వెల్బడి.

లోగడ బోర్డులో రిక్రియేషనుకు వచ్చినవన్నము 1940-41 లో యున్న సెకండరీ పాఠశాలలోని సంస్కృత సంకీర్తనలను తొలగించిరి. తదాది ప్రభుత్వము సంస్కృతము సెకండరీ పాఠశాలలో పెట్టవలసినదని తెలిపినప్పటికి బోర్డు హెచ్చరిలో ఆఫీసరుగారు ఏర్పాటు చేయలేదు. ఈ పరిస్థితులను చూచి శ్రీ గడ్డమడుగు పద్మకట అప్పారావుగారు పంపిన సూచనలు పై బోర్డు యొక్క ప్రాపర్తు, నందిగామ, తాడేపల్లి, పునాదిపాడు, జగ్గయ్యపేట, అవనిగడ్డ, కైకలూరు హైస్కూళ్లలో సంస్కృతమును 15-8-44 నుండి నేర్పుటకును, పండితులను నియమించుటకునూ సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

పెనమలూరు గ్రామములో లక్ష రూపాయల మూలధనముతో స్వయంపోషకముగా నూరుమంగల పారిశ్రామిక పాఠశాలను స్థాపించుటకు కావలసిన సంబంధపత్రములను తయారు చేయుటకు బోర్డు యెదుట పల్లికోవర్కుల స్టాండింగు కమిటీవారికి అధికార మివ్వబడెను. పెనమలూరు గ్రామములో మిడిల్ స్కూలు పెట్టుటకు తీర్మానించి అందులకు అద్దెలేకుండా భవనమును బోర్డువారికి ఇచ్చుటకు పెనమలూరు పాఠశాల ఏర్పాటు చేసినదానిని బోర్డువారు ఆమోదించిరి. జిల్లాలో ప్రస్తుతమున్న పన్నులు వేటిని వృద్ధిచేయరాదు, అదనపుపన్నులు విధించరాదాను బోర్డు ఆదాయము వృద్ధిచేయుటకు తదితర మార్గములు సూచించుటకు బోర్డు యొక్క పబ్లిక్ వర్కులు స్టాండింగు కమిటీవారిని కోరిరి.

బోర్డుయొక్క రూరల్ డిస్పెన్సరీలకు ఆయుర్వేదమందుల సప్లయి చేసిన వాటిలో పెండింగుకాలమున దాఖలుకాబడిన క్యాంపులు ప్రకారము తేలనియు, అంగ విధముగా తిరుగుట కూర్చుటలు కిట్టుట చేసినదనియు, అట్టి మందులకు ప్రయోజనము లేదనియు, ఆ మందులు సప్లయి చేసిన ఆయుర్వేదమందులకు ఖర్చు లిచ్చుట ఆపివేయుటయు బోర్డు సెంబరు డా॥ అడుసుమిల్లి నారాయణరావుగారు అభ్యంతరము చెప్పగా ఆయుర్వేదమందుల సప్లయిగురించి, వాటిపట్టుల సేవింటు గురించి విచారించుటకు బోర్డు సప్లయు హెల్తు స్టాండింగుకమిటీకి రిఫరుచేసిరి మానికొండ, ఆరిపల్లి, తుమ్మిడి రూరల్ డిస్పెన్సరీలకు నెలకు రు 10-/ల జీతముమీద మంజూరుచేసిరి. 30-6-43 తేదీగల 171 ప్రభుత్వపు జి.ఓ. ప్రకారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తప్ప మిగతా బోర్డు సిబ్బందికి అందకి కరవుబత్తెములను 1-6-43 నుండి యిచ్చుటకు తీర్మానించబడెను.

పశ్చిమగోదావరిజిల్లాకు ఆహారపదార్థములు

ఏలూరు, ఆగస్టు 10: పశ్చిమగోదావరి జిల్లాలో కొరతిగా యున్న ఈ క్రింద ఆహారపదార్థముల దిగుమతి చేయుటకు జిల్లా అధికారులు ఏర్పాటు చేయుచున్నారు ఒరిస్సా రాష్ట్రమునుండి 4000 టన్నులు చిరుతిండ్లు, చిత్తూరుజిల్లానుండి 1000 టన్నుల చింతపండు, సంయుక్త రాష్ట్రములనుండి 920 టన్నుల కందులు, ఒరిస్సా రాష్ట్రంనుండి 880 టన్నుల మినుములు, తూర్పు గోదావరిజిల్లానుండి 600 టన్నుల పెసలు, మదరాసులో ఒక ధరం ద్వారా శనగలు 120 టన్నులు, శనగపప్పు 60 టన్నులు, శనగపిండి 40 టన్నులు. స్వ. వి.

అక్రమ లాభాల ఆర్డినెన్సుక్రింద శిక్షలు

రాజమండ్రి, ఆగస్టు 12: కంట్రోలు, గ్రామఫోను పరికరాలు మొదలు గాలి కమ్మునంతుగాను దొంగబిల్లుల, దొంగ లాభాల నిమిత్త ఆర్డినెన్సుక్రింద గిరి అండ్ కో ప్రొప్రయిటరు శ్రీ హోలేటి శేషగిరి రావుగారికి అడిషనల్ డిస్ట్రిక్టు మేజస్ట్రేటు ఖాన్ సాహెబు అబ్దుల్ వహాబ్ సాహెబు గారు రు 500/- జుర్మానా విధించుచు ఈనెల 9 నేడ తీర్పు ఇచ్చిరి.

'పాకిస్థాన్' సభ

నందిగామ, ఆగస్టు 10: ఈనెల 9.వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపన్యాసకులు శ్రీయుత యస్. శ్రీనివాసరావుగారు "రాజాజీ సూత్రములు - పాకిస్థాన్" గూర్చి నందిగామ కళాశాల వాణిజ్య మండలి ప్రారంభ సమావేశమున మాట్లాడినారు. చర్చలోపు వ్యవస్థాపకులగు కళాశాల ఉపన్యాసకులు శ్రీయుత కె. యస్. శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ సభలు

ప్రభుత్వనిషేధాజ్ఞల విమర్శ

బ్రిటిషుప్రభుత్వమువారిని శిక్షాగాలిని మహాత్మాగాంధిగారు మరణించిన రాజీపరతులను గూర్చి ఆలోచించుటకు సమావేశమైన కాంగ్రెసువారుల సభను నిరంకుశముగా అణచివేయుటలో కృష్ణాజిల్లా మేజస్ట్రేటుగారు గుంటూరుజిల్లా మేజస్ట్రేటుగారికి తక్కిపోలేరు. ఈ రెండుచోట్ల కూడ సభలు బహిరంగముగ జరగక వ్యక్తిగృహములలో పెట్టి సమర్థించబడినవి. గాంధిగారి రాజీ మంతనములు రాయబారములు బహుపటుకు ప్రాతిపదికగా పైనా తీసుకొనక టోరికి నిరాకరించిన ఎవెలీ గారి తిరస్కారపు భావమే ఈనిషేధాజ్ఞల రూపకల్పనకు కారణమగు నన్నది. ఎక్కడను పట్టిన్నాదయ పరిస్థితులను కలుగక పైనుంచి క్రిందకు రుదించు బ్రిటిషుప్రభుత్వములో ఒకే విధమైన నిరంకుశత్వము ప్రస్ఫుటమగుచున్నది. కృష్ణాజిల్లాలో కదటను కాంగ్రెసువారు కక్ష యుద్దేశ్యములకు తోడ్పడే పట్టిసభలను జరుపకూడదని 25-1-44 తేదీన తీసుకు పూర్వమున్న జిల్లామేజస్ట్రేటుగారు జారీ చేసిన పాతనిషేధాజ్ఞనే ప్రస్తుత కృష్ణాజిల్లా మేజస్ట్రేటుగారు త్రివ్వతీసినారు. ప్రస్తుత బెజవాడ సభను నిషేధించుటకు వచ్చిన ప్రత్యేకకారణములేమియు చెప్పకుండగనే అజాతనిషేధాజ్ఞ క్రిందనే యీ సభను నిషేధించినారు. అజాత నిషేధాజ్ఞ అతి అనిర్దిష్టమగును అది అమలులోనుండే కాలమును గూర్చియు అతి విస్తారముగ నున్నది. అనిషేధాజ్ఞ పుట్టినకాలములో కాంగ్రెసు పక్షమున శాంతినోల్లంఘనము జరుగుచున్నదని ప్రభుత్వోద్యోగులకు దురభిప్రాయముండెను. అందుకల్ల అట్టి అతి వ్యాప్తమైన దానిని గావించినారు. కాని గాంధిగారు విడుదలై యెవరును కాంగ్రెసు పేరుమీద యెట్టి శాసనోల్లంఘనము చేయకూడదని ప్రకటించిన పిమ్మట కాంగ్రెసుయొక్క కార్యక్రమమంతియు మిగిలిన రాజకీయ పార్టీల కార్యక్రమములవలెనే శాస్త్రీయమైనదిగా తేలినదిగా వున్న ప్రస్తుత పరిస్థితులకు బొత్తిగ వర్తించనటువంటి ఆ నిషేధాజ్ఞను పునః ప్రతిమగాలించి కృష్ణాజిల్లాలో నచట్టను కాంగ్రెసుకు సంబంధించిన యెట్టి సభలు జరగకూడదని మరల చెప్పుట అర్థరహితమైన పిచ్చి సంగతి అయ్యున్నది. ఖద్దరు, గ్రామపరిశ్రమలు, అస్పృశ్యతా నివారణ, హిందూ ముస్లిం సంఘటన, జాతీయ ప్రభుత్వస్థాపనము, యుద్ధానంతర రాజ్యాంగవిధానము, యుద్ధానంతర ఆర్థిక పునర్నిర్మాణము మొదలగునవి కాంగ్రెసు యొక్క శాస్త్రీయమైన కార్యక్రమము. యీ పరిస్థితి నిమిత్తము కృష్ణాజిల్లాలోని ఏ గ్రామములోగాని పట్టణములోగాని పట్టి సభలు జరగకూడదా? హిందూ ముస్లిం పర్యవసానకారకమగు ప్రభుత్వములో రాజ్యాంగ మార్పులను గూర్చియు మహాత్మాగాంధిగారు గావించిన సూచనలను గూర్చి యోచించుట మిగుల శాస్త్రీయమైన యుద్దేశ్యము. తమ వాయువులు వీటిని గూర్చి తమకు విపులముగా చెప్పవలెనని కోరుచున్న ప్రజలకు శాస్త్రీయమైన హక్కు కలదు. మతవాదులు, కమ్యూనిస్టులు, స్వతంత్ర వాదులు మొదలైన కాంగ్రెసేతర పార్టీలు ఇంకను తమ తమ సభలు చేయుచుండగా వాటికి నిషేధములేదు. కాని కాంగ్రెసువారు మాత్రము ఆ పనియే చేయకూడదని నిషేధించబడుచున్నారు. కృష్ణాజిల్లా మేజస్ట్రేటుగారి నిషేధాజ్ఞ అనుచితమైనది మిగుల అక్రమమైనది విచిత్రమైనది. అంతే గాక అశాస్త్రీయమైనదగూడ నాయుద్దేశ్యము.

అ కాళేశ్వరరావు

వ. గో. "అసోసియేటెడు మర్చంట్సు ఛేంబర్"

ఏలూరు, ఆగస్టు 9: పశ్చిమ గోదావరి అసోసియేటెడ్ మర్చంట్సు ఛేంబర్ వార్షిక సర్వసమావేశం నేటి సాయంకాలం శ్రీ కన్యకాపర మీళ్ళారి పత్రముందు శ్రీ కట్టా సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగెను. సుమారు 600 మంది వర్తకులు జిల్లాయందు పలుప్రాంతములనుండి హాజరైరి.

ఈ క్రింది వారు నూతనసంవత్సర కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నికాబడిరి. శ్రీ కట్టా సుబ్బారావుగారు అధ్యక్షులు. శ్రీ కొత్తపూడి సీతారామయ్య, ఉపాధ్యక్షులు. శ్రీ యుకులు మందా జగన్నాథం, వి. వి. శర్మగార్లు సంయుక్త కార్యదర్శులు. శ్రీ కంగుల రాధాకృష్ణమూర్తిగారు కోశాధికారి, కిరుగూళ, వివిధ వర్తక శాఖల తరఫున సుమారు 50 మంది కార్యనిర్వాహకవర్గమునకు సభ్యులుగా ఎన్నికాబడిరి.

ప్రధిశ్యమువారు అగుటలో పెట్టిన, అధిక నిల్వలు అక్రమలాభముల ఆర్జించినను సభవారు అరికట్టుదురుగా, వర్తకులందరూ దీని నమలులో పెట్టవలసినదని తీర్మానించిరి. స్వ. వి.

మితవ్యయమునకు శత్రువులు



దుస్తులను చేదనీటియందు నానబెట్టవలెను. ఇట్లు చేయుటవలన వాని నుండి మురికి వదలును.

501 సబ్బును రాయలనినంతమాత్రమున మాత్రము రేరకగా వస్త్రమందు. ఇట్లు చేయుట వలన సబ్బు వృథాపోవుట దుస్తులు పాడవుటంత వధి జరుగును.



చలవాత పరిశుభ్రమైన నీటిలో ముంచి నల్లంగలయు పోవువరకు రుదుగుడు. మీదు జాగర్తముగా చలువనీటి పరిశుభ్రమైన తెల్లని దుస్తులను పొందెదరు.

వస్తాదు (కుస్తీపట్టేవాడు)

సాధారణపు కోడి మెడకంటె బట్టలు మోటుగానేయుండవచ్చును. కాని అంతమాత్రమున వాని నీవిధముగా వాడకూడదు. దుస్తులను మృదువుగా, జాగ్రత్తగా వాడినచో అవి అందముగా నుండి చాలకాలము మన్నును. బట్టలను మృదువుగా మరియు ఇంకనూ బాగుగా నుంచుటకు ఈ క్రింది మార్గముల ననుసరించుడు.

501

బట్టల సబ్బులు

టాటాలో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు, - నిర్మించబడినది.

A TATA PRODUCT

టి తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లి॥

New Elphinstone

న్యూ ఎలిఫిన్‌స్టన్

15—8—44 నుండి ప్రారంభము

గగుర్పాటు గలిగించే అనేక ఉద్రేకపూరిత ఘట్టనములతో కూడిన

TARJAN'S DESERT MYSTERY

STARRING

Johnny Weissmuller

Fancy Kelly & Jonny Sheffield.

టార్జాన్ చిత్రాలలో బ్రహ్మాండమయినది.

RKO రేడియో చిత్రాలు.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం

ప్యాసింగ్ షో

వాడండి

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదతీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అని వాడితే పొగపీల్చే ఆనందం అధికముగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 2½ అణా లు.

VPS/81.

ఘట్టి గంధకయుతమైన రాగితగరమిశ్రమము

K బ్రాండ్

మిశ్రమమే

ఇది ఎక్కువ ఒత్తిడిగల వాల్వులలోను, పెద్ద బేరింగుల పరీక్షకు నిలచినది.

నెం. 1: మంచి టెన్‌షన్‌గల ఘట్టి గొప్ప శక్తితో కూడిన లోహమిశ్రమము. మంచి రకపు పూతలకు పనికివచ్చును. చక్రాలకు, వాల్వులకు, జాయింట్లు అతుకులకు రకమైనది చేయబడినది.

నెం. 2: మూర్కెటులో నున్నవాటికంటె చాలమంచిది. దుమ్ముధూళి, అసుద్రమములు అంటివుండవు. మంచి శక్తితో ఘట్టిగాయుండవలసిన పోతలకు చాలమంచిది.

నెం. 3: చుట్టబడిన గంధకధృతమైన రాగి తగర మిశ్రమము. బి. యస్. యస్. సి. ఏ భాగానికైనా పూరపూయబడిగాని, ఇంగాట్లుగా గాని దొరకును. సాగుటకు తగినంత మెత్తదనం కలిగి ఘట్టిగా యుండును. పెద్దపట్టాలుగాను, ముక్కలుగాను, బద్దలుగాను, తీగెలుగాను దొరకును.

K బ్రాండ్ మిశ్రమములు

మిగతా కె బ్రాండ్ మిశ్రమములు, రాగి, ఇత్తడి, తుత్తునాగము, పైపులోహము, ఒడుగుకు పోసటువంటి లోహం మరియు అతుకులోహము దీనిక్రిందనే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రమములు కోరిన పంపబడును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.

జయపూర్.

(జయపూర్‌స్టేటులో స్థాపితము)

వి. వి. సి. ఐ. రైల్వే

Descriptive folders on any of the above alloys will be supplied on request, to Bombay Office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586



మదరాసు రేడియో

ఆగస్టు 15 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. అప్పుకవల్లి. మ॥1-40; 2-30 కిరాస్తులు. 3-0 ప్రవ (తమిళనాటకం బిల్హణీయం) సా॥ 4-30 కంపలత (తెలుగు నాటకం బిడిపిల్లలుగాను) సా॥ 5-30; రా॥ 10 0 టి.జ్ఞానాంబాళ్. 8-40 జంత్రసమ్మేళనం. 7-10 హమీద్‌హుసేన్. 7-45 గ్రామోత్సవ యం వస్తుసమృద్ధి (తెలుగు ప్రసంగం) 8-0 టి. షట్టుస్వామయ్య. 9-30 వి. వి. సి. ప్రసారం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 6-40 రంగస్థలం. 7-0; రా॥ 9-30 హమీద్ హుసేన్. 7-10 గ్రామీయుంకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 14

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌వచ్చు కిటో అపీసు పెం 71-2-0 71-10-0 పేరుపెనగలూ పె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి టెక్కు-రకం 165 0-0 ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సు తో వచ్చు 169-0-0 చెంకాయ మా పె 38 పౌనుగలదన్నా 1 కి 18-8-9 కొల్లకి కాయలు (పిలోసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ కిలిపరి) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 11 వ రకం 195-0-0

ఎక్కెర: కాన్పూరు 47-5-6. 47-6 9

బంగారు, వెండి: వరరను 1 కి (పిల్లరధర) 51-12-0 పెట్రోబంగారు తులం 75-11-0 వీనుపెండి తులము 100 కి (రెడి) 133-8-0 తులంపెండి 1 కి 1-6-0.

సేర్సుటాక్సు. ప్రత్యేకం.

నూలు ధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-11-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-7-6. 80 నెం. బూడిదెరంగు (5 పౌ) 25-8-0. కాయంబత్తూరు మిల్సు:- నెం. 20 కంకోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కాపుచేసు (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. బోతరి మొదలికం (5 పౌ) 18-7-6. 60 నెం కాన్పిన్ (5 పౌ) 18-7-6. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-8-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 37-6-6.

కావలెను

కొద్దిమంది మాల్డర్లు అసిస్టెంటు మాల్డర్లు కావలెను. కనీసజీతం తెలియపరచుచు దరఖాస్తులు పంపుకొనుడు. ఆసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్, మంగళగిరిపోస్టు.

వజ్రాలు

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారీంపు.

యూనివెందర్స్:

చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ, పెద్దబజారు, తిరుచినాపల్లి.

స్త్రీల హస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

సింధూరము

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

మద్రాసు వెల్లింగ్టన్‌లో రాబోవు మార్పు

నేకా సూ ట్స్

KARADAR PRODUCTIONS

నటీనటులు:

మెహతాబ్, ఉల్లాస్, సాహు మోడక్, నిర్మల, జాగీర్దార్, ఏ. షా మొదలైనవారు.

61 రోజుల ముందలి మొదలు.....16 రోజుల పదుచు పెండ్లాం కథ.

త్వరలో విడుదల కానున్న కేంద్రములు

సరస్వతి-బెజవాడ, న్యూ అపేరా-మైసూరు, బాలాజి-మెంగుళూరు

కపూర్ చంద్ రిలీజు.

శ్రీనివాసశాస్త్రి విమర్శ

26 వ పేజీ తరువాయి

అధికారం వస్తుగించటం

బ్రిటిషుప్రభుత్వం అధికారం వదులుకోకపోతే అసలు కథే మారుతుంది. గాంధీజీన్నాలు ఒకమాటపై వస్తే-దాని ప్రకారం కార్యసంఘ సభ్యుల్ని పదిలిపెట్టవలెనని వైస్రాయిని అడగవలసి వుంటుంది. ఆయన ఏం చెబుతాడో చెప్పటం కష్టం. అయినా మీరు స్వాతంత్ర్యం మాట నన్నడగకండి. కావాలిస్తే క్రిప్సు ప్రతిపాదనలు కొంచెం- అక్కడ-ఇక్కడ మార్పులతో పుచ్చుకోవచ్చు. నా అభ్యంతరం ఎప్పుడూ లేదు అంటాడు. మనకు స్వాతంత్ర్యం ఇవ్వటానికి బ్రిటను ఒప్పుకుటుందన్నమాట 100 కి 95 వంతులు నేను నమ్మలేను. ఇక యుద్ధకాల మంత్రివర్గం మాట ప్రస్తావించినపుడు వైస్రాయి కొత్తప్రశ్నల లేవదీయవచ్చు. వాటి చర్చల్లో పుణ్యకాలం కాస్తా గడచిపోవటం యుద్ధం అయిపోవటం తటస్థించవచ్చు.

సంస్థానాధీశులు

వైస్రాయి చెప్పటమాట ఏమోగాని- ఈ రోజుల్లో ఎమెరీ-చర్చిలు సలహాలేందే పూచికపుల్ల ఎత్తుపని మట్టుకోడు. ఎమెరీ యూ ఘనుడు, చర్చిలా అంతకంటె ఘనుడు. వారిద్దరిలో ఎవ్వరో ఒకరు ప్రధానులు అవ్వటంలో పూర్వస్థితులు మరీ అధ్వాన్నం కావచ్చు. "ఘనతేమను వస్తే జాతీయోద్యమం ప్రధమగణ లోకి వస్తాం అని చెప్పాను. ఇప్పుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. మామాట ఖరారుకావాలి" అని సంస్థానాధీశులు ఒకరి తరువాత ఒకరు పలకవచ్చు. బ్రిటిషు ప్రభుత్వ రక్షణ సర్వకాలం లేమకుండాలని వైజాం పునశ్చరణ చేయవచ్చు. అసలు మేమూ-బ్రిటను ఒకకుటుంబంలో వాళ్లం మీ ప్రస్తక్తి మాకులేదు పొండి' అని పరిశాంతరుడ బాయించవచ్చు. సర్వాధికారులూ భారతీయులయితే నా సంస్థానాధీశులమీద దమనాత్రం వారు చెయ్యి చెయ్యటానికి వీలులేదనీ, వీపై సర్వాధికారం బ్రిటనుకే వుంటుందనీ 1930 పూర్వం కోట్లు ఖర్చుపెట్టి సంస్థానాధీశులు బ్రిటనులో పెద్ద న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయాన్ని కొనక్కు వచ్చారు. ఇదంతేమను ఎప్పుడో ఎగిరిపోయింది కాబట్టి ఇక-మీకూ మాకూ పొత్తేమన్నా అనవచ్చు. ఈ ఈవిధాల స్వాతంత్ర్యానికి వారు అడ్డువచ్చినా రావచ్చు. వచ్చుపోనీ బ్రిటను రక్షణ వదులుకుంటారా! హిందూస్తాన్ కెసి చేతులు చాచాలా, పాకిస్తాన్ కేసి చూడాలా? అందువల్ల ఐక్య భారతవర్షంలో చేరుతామని వారంటే ఆక్షేపణ పనిలేదు. ఇదమిత్థమని వారి నిర్ణయం ఎల్లా వుంటుందో చెప్పలేం గాని ఈ వుద్యమానికి సాధ్యమైనంతవరకు అడ్డే రావచ్చు.

బ్రిటను అంగీకరించవచ్చు

వుండివుండి కిస్టిస్టో చిన్నజన వల్ల కాదన్నాడు. బెంగాల్ పాట్లుమాటో ఏమో పేపల్ అడేమాట అనగలిగాడు. కిల్లంతా రేపొచ్చే కష్టాలు ఎదుర్కోవలసినవారవటంవల్ల ఇల్లా చెప్పి వుండవచ్చు. బ్రిటిషు రాజకీయ వేత్తలు దూరదృష్టికలవారవటంవల్ల ఇండియా పెద్ద అధినివేశమైతే చెప్పినమాట విదుముక్కలు చెయ్యటానికి ఒప్పుకోవచ్చు. నాలుగుముక్కలు చేసి నలుగురు ప్రధానులకూ ఎరలు వేస్తూ-చలగుసానీ ఒకరితలలూకరికి "కిడెక్కి" కొట్టించటం వారికి నేర్పవలసిన విద్య కాదు. ప్రధాన్యవసరాల్లో నలభయికోట్ల తిప్పుగా ఒక్కడేమట్టాడినపుడు మనమాట యథేచ్ఛగా చెల్లుకుంది ఒకవేళ బ్రిటను కాదన్నా నలుగురూ వాళ్లనే ఛీ అంటారనే అభిప్రాయం మనకు తగదు. అది మిథ్యాభిప్రాయం. విభజన మనకు విప్రాయం. శిన్నాకుమనం లొంగరాదు. లొంగామా స్వాతంత్ర్యిమూ వుండదు ఏమీ వుండదు. రెండూ శూన్యమౌతాయి.

వచ్చే ముప్పు చూడండి

పాకిస్తాన్ వస్తుంటే అనకుంటాం, ముస్లింలు మతపిచ్చిగలవాళ్లు కెబ్బలాట అంటే వాళ్లకు ఇష్టం ఇప్పుడు వాళ్లు సర్వంగానే వుండవచ్చు. దూరం ఆలోచిద్దాం. మనకేం కెబ్బవచ్చినా సాయుధ్య సరిహద్దుమంచే వచ్చింది ఇప్పుడీ పాకిస్తాన్ రాజ్యాలు అటు వాయవ్యంలోనూ ఇటు ఈశాన్యంలోనూ మంచి పొలిమేరల్లో వున్నయి రాజ్యాంగం సన్నాహాలు చేసేవాళ్లు చాలాదూరం ఆలోచించాలి. వాళ్లు రేపు మనకు మంచిపొరుగువారవుతారనే నమ్మకం ఎల్లా అనుకోవటం? అందువల్ల మన పిల్లల మంచి కెంపైనా మన మీ విభజన యత్నం వదులుకోవాలి. బ్రిటిషువాళ్లను తరిమివెయ్యటానికి ఏకీభావం పూనటం చాలదు సంతతి సంసర్గం వల్లా, పరస్పర సౌజన్యం వల్లా శాశ్వతమైన - స్నేహాన్ని సంపాదించాలి. అర్థశతాబ్దాలుగా వలె హిందూ ముస్లిం సస్యవృక్షుల మేళనించాలి భారతీయైక్యం భంగపోశంలోనూ, రాజకీయాల్లో నైగాకుండా సంస్కృతులల్లో గూడా సంభవిస్తే, ఉభయ సంస్కృతులు ఒకటిగా పోతపోయ్యి కలిగిన వాడే, హిందూ ముస్లిం జాతుల అభ్యున్నతి, లభ్యమౌతుంది. భారతాభ్యుదయం కరతలామలకం అవుతుంది.'

రేడియోవారి విందు సందర్భంలో సర్ సుల్తాన్ అహమద్‌గారు మా ప్రతినిధితో సంభాషిస్తూ వున్నప్పుడు

"దేశ ఐక్యతను నాశనం చేయడమే"

రాజాజీ సూత్రంపై అభిప్రాయాలు

మద్రాసు, ఆగస్టు 12: రాజగోపాలాచారిగారి దేశ విభజనసూత్రాన్ని గురించి సంతీపకానాథ్‌గారు ఇలా విమర్శిస్తున్నారు.

"తరతరాలనుగా భారతదేశ ప్రముఖులు ఏ వ్యక్తిని నిర్మించి, రక్షించమనం టూరన్నారో ఆ వ్యక్తినే భారతదేశానికి ఏదో స్వాతంత్ర్యాన్ని వస్తుందని వాదిస్తూ నేటి కాంగ్రెస్‌లోని 'హైందవ రాజకీయ వేత్తలు ఊపిరంగా నాశనంచేయ బూనుకోవడం వాస్తవంగా ఘోరవిపత్తినే భావించవలసివుంటుంది భారతవిభజనద్వారా చేకూరే స్వాతంత్ర్యం కేవలం తాత్కాలికమైనది మాత్రమే. తాత్కాలిక ప్రయోజనంకోసం దేశ విభజన కూడనిపని."

ప్రఖ్యాతరచయిత కె. ఎస్. వెంకటరమణిగారు ఇలా ప్రకటిస్తున్నారు.

"శతాబ్ది పానిపట్ యుద్ధం మొదలు నేటి వర్తమాన యుద్ధం వరకు, హైందవనాయకత్వాన్ని అడ్డుకలకైన దురదృష్టం పెంచబడి తరుముతున్నట్లు కనిపిస్తున్నది. ఈ దురదృష్టసమయంలో రైట్ ఆనరబుల్ శాస్త్రిగారు, సర్ సి.పి గారు సమర్థమైన హితబోధ చేస్తున్నారు. పాకిస్థాన్ విషయంలో రాజాజీ గాంధీజీ తీవ్ర పక్షానికి తిన్నగోవడం, వర్కింగ్ కమిటీ సభ్యులు కారాగార బద్ధులై వుండగా మహాత్ముడు ఒక నిర్ణయానికి రావడం, ఇవన్నీ చూస్తే గాంధి ఉద్యమానికి ఒక ఘోరపరాజయం సంభవించిందనే చెప్పవలసి వుంటుంది"

సాకేతిసురువు గారు ఇలా ప్రకటిస్తున్నారు.

"సాంఘిక సమస్యాపరిష్కారానికై, మహాత్ముని ఆమోదంతో రాజాజీ చేసిన ప్రతిపాదనలు ప్రస్తుత భావపరిష్కారానికి ఉత్తమమైన పనే చెప్పాలి. కాబట్టి అందరూ ప్రతిపాదనలను బలపరచి గాంధీజీ - నిన్నా సమావేశం జయప్రదం కావాలని ప్రార్థించాలి"

రూజ్‌వెల్ట్ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

అంతంచేసినట్లయితే, పసిఫిక్ ప్రాంతంలో శాశ్వతశాంతిస్థాపనకు అవకాశం కనిపిస్తుంది. అంచేత మేము మా ఆర్థిక, వ్యాపార భవిష్యత్తును గురించి ఆలోచించుకోవడంలో అబ్బురపడేదేమీ లేదు. అమెరికాకు, సైబీరియా, చైనాలకూ మధ్య పెద్ద ఎత్తున వ్యాపారం సాగవచ్చు. ఇందుకు అలాస్కా, అల్యూషియన్ దీవులు విశేషంగా సహాయపడగలవు అలాస్కా - అల్యూషియన్ దీవుల మార్గానికి దక్షిణంగా వున్నదీవులను అమెరికా రక్షణార్థం ఉపయోగించుకోవలసివుంటుంది. మెక్సికో, పనామా కాల్వ మొదలు సైబీరియా వరకు అమెరికా రక్షణకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. దక్షిణ పసిఫిక్‌లోని దీవులకు కూడా ఇదేమాదిరి ప్రాధాన్యం వున్నది. వాటితూర్పుగా మా వ్యాపారం సాగుతుంది.

మిత్రరాజ్య భూభాగాలను వేటినీ మేము కోరము కాని, భావి దురాక్రమణకు ఆరికట్టడంలో మేము జరిపే చర్యలలో మిత్రరాజ్యాలు సహకారం చూపుతనే విశ్వసిస్తున్నాను. ఇట్టి సహకార విధానంతో మధ్య దక్షిణ అమెరికాలను మేము కాపాడగలము.

పసిఫిక్ రాజ్యప్రజల భవిష్యత్తు చాలా కాలంపాటు మా దేశభవిష్యత్తుతో మిళితమై వుంటుంది. తమ తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి కోట్లకొలది పసిఫిక్ రాజ్యప్రజలు ఇప్పటికే ఆతురతపడుతున్నారు. ఒక్క జపాన్ ప్రజలు మాత్రమే ఇట్టి ఆతురతను కనపరచడంలేదు. ఇప్పటికి దాదాపు శతాబ్దాలనుంచీ జపాన్ ప్రజలు తమ పాలకుల చర్యలను మోదిస్తున్నట్లు కనబడుతుంది. జపానుమాటను మనం నమ్ముజాలక పోవడం నిజంగా విచారకరమైన విషయమే. విశ్వరాజ్య సమ్మేళనంలో జపానును చేర్చుకునేముందు ఆదేశ ప్రజలిని అనేక సంవత్సరాలపాటు పరీక్షించడం అవసరం. జపాన్ ప్రమాదాన్ని తొలగిస్తే, పసిఫిక్ రాజ్య ప్రజలలో జపానంటే వున్న భయాన్ని తొలగించినవారమవుతాము."

రెండవ రంగం

1 వ పేజీ తరువాయి

అమెరికనులు ఏకధాటిగా ముందుకుపోయి శత్రుసేనలపై దబ్బతీసారు. ఆరేక జర్మను కవన, కాల్బలదళాలు పెద్ద పెట్టునే ఈ తిరోగమనం సాగిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

కేప్‌కు దక్షిణంగా దాదాపు 25 మైళ్ల యుద్ధరంగంలో మిత్రసేనలు గత వారంలోనూలలో ఐదు పెంపులు 10 మైళ్ల వరకూ పురోగమించినవనీ, ఇప్పటికీ క్రమశః పురోగమనం సాగుతుందనీ సుప్రీమ్ కార్యాలయ ప్రకటన

వెయిక్‌నదీ ప్రదేశమంతటి ఒడ్డున మిత్రసేనలు క్లైజెజాక్ పట్టణానికి 1500 గజాల దూరంలోనూ, ఫలెయిసీకి పశ్చిమదిశగుంచి 8 మైళ్లలోనూ, తూర్పుగా 7 మైళ్లలోనూ చేరగలిగినవి. మోర్టెయిన్‌వద్ద మిత్రసేనల స్థానాలు బలపడినవి. కేప్‌కు తూర్పుగా లిసీ, రూసల్స్‌లోర్డ్సు జంక్షన్‌పై మిత్రవిమానాలు కెరటాలుగా వచ్చి దాడులు జరిపినవి. ఓర్నీ, వెయిజ్‌ల మధ్య మిత్రసేనలు ఇటీవల సాగించిన పురోగమనం ఫలితంగా మిత్రశ్రేణుల వంపులు పోయినవి. మొత్తంమీద జర్మనులు ఈప్రాంతంలో తీవ్రమైన ప్రతిఘటననే సాగిస్తున్నారు.

కేప్‌కు దక్షిణంగా రెండు పాయలగా పురోగమిస్తున్న మిత్రసేనలు ఓర్నీ, వెయిజ్‌నదుల మధ్యభాగంలో కలుసుకున్నవి బ్రెట్టి విల్లీ సర్ వెయిజ్‌నుంచి బార్బరీపైగా ముందుకు పోతున్న మిత్రసేనలు పూర్తిగా పట్టణాన్ని చేసినవి.

మోర్టెయిన్‌కు తూర్పుగా ఒక మిట్ట ప్రాంతంలో అమెరికన్ పటాలం ప్రధాన దళాలతో వారంరోజులక్రితం వేరైపోయి యిప్పుడు రక్షింపబడింది. మోర్టెయిన్‌పై జర్మన్ నిన్న జరిగిన యెదురుదాడులన్నీ తరిమివేయబడినవి. వాయవ్య ఫ్రాన్సులో వున్న జర్మన్ సేనలపై ప్రమాదం హెచ్చుతున్నది. మెయినీ సార్తీనదుల మధ్యగాను, లీమాన్స్‌కు ఆవలగానూ పారిస్ వైకి బలీయమైనమిత్రసేనలు పురోగమిస్తున్నవి బ్రిటనీలో శత్రువు శేష కార్యక్రమం లో నసాగుతున్నది కేన్, ఫలెయిజ్జీ మధ్య నింపాదిగా పురోగమిస్తున్న బ్రిటిషు, కెనడియనుసేనలు శత్రు ఎదురు దాడులను తరిమివేసినది. కేనుకు ఆగ్నేయంగా 10 మైళ్లలో వున్న ఫీర్‌విల్లీవద్ద జర్మనులు అతి తీవ్రమైన ఎదురు దాడి జరిపారు. ఫలెయిసీకి 11 మైళ్లు వాయవ్యముగా వున్న లీవ్యూవద్ద బ్రిటిషు కెనడియనుసేనల కలయిక జరిగింది. ఫర్రీహోర్కర్టన్ తూర్పుగా 4 మైళ్లలో వున్న స్టిక్స్ ఇప్పటికీ జర్మనుల అధీనములోనే వున్నది.

కేన్‌కు దక్షిణంగానూ, ఒర్నీకి తూర్పు, పశ్చిమదిశలగానూ మిత్రపురోగమనం ఒక పెద్ద సముద్రం కెటా మాదిరిగా వున్న దనవచ్చు.

లీమన్స్‌కు ఉత్తరంగా 50 మైళ్లలో వున్న ఆర్జంటాను ప్రాంతంపై 200 మిత్రవిమానాలు శనివారంనాడు విజృంభించి దాడులు జరిపినవి. ఎలెంకౌను ప్రాంతంలో యుద్ధం మరికొంత ఉత్తరదిశకు విస్తరించిందనీ, ఉద్ధృతం ఎక్కువైందనీ జర్మను ప్రకటన తెలుపుతున్నది. సెయింట్‌సిలెక్ ప్రాంతంలో జరిగిన జర్మను ఎదురుదాడులను కెనడియను సేనలు తరిమివేసినవి. లోయర్‌లోయరులో శత్రువు శేష కార్యక్రమం సాగిపోతున్నది.

బ్రెస్టీ నగరానికి ఉత్తరంగా జర్మనులు జరిపిన స్థానిక ఎదురుదాడి తరిమివేయబడింది. లాంబీయెంట్ పరిస్థితి లో మార్పేమీ లేదు.

ఎక్కడ ఆగటం?

జర్మనులు ఫలెయిసీపైకి తూర్పుదిశగా పెద్దపెట్టునే తరోగమిస్తున్నప్పటికీ, ఇక ఈ శత్రుసేనలు యెక్కడ ఆగుతవో యెవరూ చెప్పలేరనీ మిత్రపక్షాధికారులు తెలియచేస్తున్నారు. జర్మనులకు తగినంత గా రవాణాసౌకర్యాలు లేనందున మిత్రవిమానబలానికి శత్రుసేనలను బలిగొనవచ్చునట.

మిత్రసేనల కీ తెరలోనులో దాదాపు 12 జర్మన్ దళాలు చిక్కుబడే ప్రమాదం ఏర్పడింది. వీరు తిరోగమించడానికి ఫలెయిసీ-తిన్సీ స్థానాలు. ఇది కొంచెం యూతిబడితే యిరు సగలు కొందులు తప్పరహదారన్నమాట వుంటుంది.

మీ రేల యౌవనముగాను, ఆకర్షణీయముగాను ఉండగూడదు

ప్రతిరాత్రి రెండు బైల్‌బీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించినయెడల మీరు బలముగా నుండవచ్చును. అవి మీ కండ్లలో కాంతిని చేకూర్చి మిక్కిలిగా దూచుటకు కొన్ని సంవత్సరములు పడుచుగా నుండునట్లు చేసి, మంచి ఆరోగ్యమును చేకూర్చును.

బైల్‌బీన్సు మీ ముఖవర్చస్సును శుభ్రపర్చి వృద్ధత్వమును పోగొట్టును. అందుచే, మీరు ఆకర్షణీయముగాను, యౌవనముగాను నుండవలెనన్న నిద్రింపబోవుటకు ముందు బైల్‌బీన్సును సేవించుడు.

ప్రతిరోజు 1,000,000 బైల్‌బీన్సుకుపైగా అమ్మబడుచున్నవి.

ఏజంట్లు: దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.

బైల్‌బీన్సు పనిచేయువిధము:—బైల్‌బీన్సు శుద్ధమైన దుంపపదార్థములచే తయారుచేయబడుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవించవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుభ్రపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును.

BILE BEANS

బైల్ బీన్సు మిమ్ములను యౌవనముగా నుంచును

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, అంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు. దళవరికావితాలు. కాలిలో బైండు. రు. 6-0-0 ముందే పంపు బైలుస్టేషన్ పేరు తెలుపువారికి భర్గులు మేమే భరించి పుస్తక మంపెదము. సరస్వతి పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

ఎంజీనీర్

మంచి జీతంతోపాటు, మనైపుణ్యాన్ని వృద్ధిచేసుకోండి

ఈ క్రిందివాటిలో మీకు ఏది తెలుసు?

జనరల్ ఎంజినీరింగు
స్మాల్ ఆరమ్స్
మోటార్ & కోచ్‌బాడీ బిల్డింగు
మెటల్స్
ఎలక్ట్రికల్ ఎంజినీరింగు
డీసెల్ అండ్ రేడియల్ ఎంజిన్స్
మోటార్ ఎంజినీరింగు
మిల్లింగ్ అండ్ స్లాటింగ్
టర్నింగ్ అండ్ గ్రయిండింగ్
ఫౌండ్రీవర్క్
ఎసెటిలీన్ అండ్ ఎలక్ట్రిక్ వెల్డింగ్
పెయింటింగు అండ్ కార్బెంట్రీ
టిన్ అండ్ కాపర్‌వర్కు
వైర్‌లెస్ ఎంజినీరింగ్
వాచ్ మేకింగు
టెక్స్‌టయిల్స్ & అప్‌హోల్‌స్ట్రీ

మైన చెప్పినవాటిలో మీకు ఏవొకదానినిగురించిగాని ఏమాత్రం తెలిసినా మీరు ఈవేళనే ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్సులో చేరవచ్చు. మీకు మంచిజీతం యిస్తారు. భోజనము, బట్టలు, బసఉచితము. ఇవికాక ఇంకా అనేక సౌకర్యాలు. అంతేకాకుండా, మీ వృత్తిలో అతి ఆధునికపద్ధతులను నేర్చుకొనే ఉత్తమ అవకాశం వుంటుంది. పూర్తి వివరాలకు ఏ రిక్రూటింగు ఆఫీసుకయినా వ్రాసి తెలుసుకొనుడు.

A. A. A. 1036.

ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్సు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.